
జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05    సంచిక : 360    పేజిలు : 08,  వెల రూ. 5రూ/    గురువారం - 05 - జున్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## తొక్కిసలాట ఘటనపై
# స్పందించిన సీఎం చంద్రబాబు




- బెంగళూరులోని చిన్న స్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించారు.
- మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు.
- గాయపడిన వారు నగరంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.
- చనిపోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు

అమరావతి, జూన్ 04: కర్ణాటక రాజధాని బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో చాలా మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన తనను బాధించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని

## రాష్ట్రవ్యాప్తంగా 'వెన్నుపోటు దినం'కు
# భారీ స్పందన వచ్చిందని

- ❖చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఒక్క హామీ నెరవేర్చలేదన్న జగన్
- ❖ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపణ
- ❖ప్రజల ఆవేదన, ఆగ్రహం వెల్లువెత్తిందన్న వైసీపీ అధినేత
- ❖న్యాయం, ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టీకరణ



చంద్రబాబు అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా ఏడాది పూర్తయిందని, ఈ సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా దారుణంగా మోసం చేశారని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని, అందుకే జూన్ 4వ తేదీని 'వెన్నుపోటు దినం'గా పాటిస్తున్నామని ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తమ ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారని జగన్ పేర్కొన్నారు. జగన్ ఈ మేరకు నేడు సోషల్ మీడియాలో స్పందించారు. చంద్రబాబు ఏడాది పాలనపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సరిగ్గా ఏడాది క్రితం, జూన్ 4న, చంద్రబాబు ఎన్నో గొప్ప వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు, కానీ ఒక్కటి కూడా నెరవేర్చలేదు. బదులుగా, ఆయనను నమ్మిన ప్రజలనే దగా చేశారు. ఆయన అసత్య ప్రకటనలు, విఫలమైన హామీలు, మరియు దారుణమైన వెన్నుపోటు రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశలోకి నెట్టాయి" అని విమర్శించారు. మిగతా..2లో

## ప్రజాస్వామ్యానికి కొత్త దిశను
# ఇచ్చిన రోజు జూన్ 4

- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రత్యేక ప్రకటన
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తోందని వెల్లడి
- తొలి ఏడాదిలోనే 700కు పైగా అభివృద్ధి, సంక్షేమ హామీలు అమలు చేశామని స్పష్టం
- రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి




అమరావతి : చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని ధీమా జూన్ 4వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మార్గదర్శకమైన రోజని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ఈ రోజు ప్రజాస్వామ్యానికి కొత్త దిశను చూపిందని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి సరిగ్గా ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది కేవలం ప్రభుత్వ విజయం మాత్రమే కాదని, ప్రజా సేవ చేయాలనే సంకల్పానికి ప్రజలు ఇచ్చిన బలమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు

## వెన్నుపోటు దినం
# నిర్వహించిన వైసీపీ





- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది
- వెన్నుపోటు పదానికి జగనే పేటెంట్ రైట్స్ తీసుకున్నారని షర్మిల ఎద్దేవా
- ప్రతిపక్ష నేతగా జగన్ విఫలమయ్యారని, ఆయన కూడా వెన్నుపోటుదారుడేనని వ్యాఖ్య

వెన్నుపోటు అనే పదానికి జగన్ బ్రాండ్ అంబాసిడర్.... ఆ పదానికి పేటెంట్ హక్కులు కూడా ఆయనకే దక్కుతాయి"

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ అమరావతిలో సమావేశమైంది.
- అభివృద్ధి కోసం రూ.13.50 కోట్ల నిధుల విడుదలకు కేబినెట్ ఆమోదం
- ఈ సమావేశంలో భాగంగా సీఎం చంద్రబాబుకు కేబినెట్ అభినందనలు తెలిపింది.
- ఉద్దానంకు రూ. 5.75 కోట్లు, కుప్పంకు రూ. 8.22 కోట్లు కేటాయించనున్నారు.
- రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్కోటి చొప్పున ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటునకు మంత్రి వర్గం ఆమోదం.
- పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ప్రోత్సహించడం కోసం నిబంధనలను సైతం సవరించామని స్పష్టం

## ఈ నిర్ణయాలకు
# కేబినెట్ ఆమోదం

### వన్ టైం సెటిల్‌మెంట్ కింద వయబిలిటీ ఫండ్ ఇవ్వాలని కేబినెట్




అమరావతి, జూన్ 04: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ సచివాలయంలో కేబినెట్ బుధవారం సమావేశమైంది. ఈ భేటీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ

## బెంగళూరు తొక్కిసలాటపై
# స్పందించిన పవన్ కళ్యాణ్





## ఆర్సీబీ విక్టరీ సంబరాల్లో విషాదం
## తొక్కిసలాటలో పదకొండు మంది మృతి!




## ఇందిరమ్మ ఇళ్లపై
# అదిరిపోయే అప్డేట్..

వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని





ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు

తమ ప్రభుత్వం పేదల మేలు కోసం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## ఎర్రగడ్డ ఘటనపై ప్రభుత్వం సీరియస్..
# ఫుడ్ కాంట్రాక్టర్, ఆర్ఎంవో డాక్టర్ సస్పెండ్

- రోగులకు కలుషితాహారం సరఫరాపై ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం
- ప్రస్తుతం ఉస్మానియాకు చెందిన వైద్యుల బృందాన్ని ఎర్రగడ్డకు రప్పించి పర్యవేక్షిస్తున్నారు.
- రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చక్కెర పరమాన్నం రోగులకు పెట్టారు.
- మిగిలినవారి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు చెబుతున్నారు.




హైదరాబాద్ : ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్? అయ్యింది. రోగులకు కలుషితాహారం సరఫరాపై ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆస్పత్రిలో ఆహార పదార్థాలు సరఫరా చేసే కాంట్రాక్టర్ జైపాల్ రెడ్డితో పాటు, ఆర్ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చేసింది. ఈ ఘటనలో భూపాల్‌పల్లికి చెందిన కరణ్ అనే యువకుడు తీవ్ర అస్వస్థతకు గురై చనిపోగా మరో 92 మంది రోగులు అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

సీఎం రేవంత్‌ను కలిసిన ట్రైనీ ఐఏఎస్‌లు

కలుషితాహారం ఘటనకు ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ జైపాల్ రెడ్డి తీవ్ర నిర్లక్ష్యమే కారణం అని గుర్తించారు. ప్రస్తుతం ఉస్మానియాకు చెందిన వైద్యుల బృందాన్ని ఎర్రగడ్డకు రప్పించి పర్యవేక్షిస్తున్నారు. మిగిలినవారి పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే సోమవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చక్కెర పరమాన్నం రోగులకు పెట్టారు. దీంతో పాటూ పండ్లు, పాలు, గుడ్లు అందించారు.

## సైన్యంపై గతంలో చేసిన
# వ్యాఖ్యలపై విచారణ



"ఆర్మీని కించపరచొద్దు" అంటూ

రాహుల్‌కు హైకోర్టు హితవు

### వాక్ స్వాతంత్ర్యానికి హద్దులున్నాయని వ్యాఖ్య

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి అలహాబాద్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైన్యంపై గతంలో ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మన సైన్యాన్ని కించపరిచేలా మాట్లాడే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేసింది. గతంలో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా స్వాధీనం చేసుకుంది. కానీ, కేంద్రంలో అధికారంలో ఉన్న వారు దాని గురించి ఒక్క ప్రశ్న కూడా అడగరు. అరుణాచల్‌ప్రదేశ్‌లో 20 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. దీని గురించి దేశ మీడియా ప్రశ్నించడం లేదు. ఇది నిజం కాదా? మిగతా..2లో

## రాష్ట్రవ్యాప్తంగా 'వెన్నుపోటు దినం'కు

# భారీ స్పందన వచ్చిందని

ఈ నేపథ్యంలోనే తాము 'వెన్నుపోటు దినం'కు పిలుపునిచ్చామని, దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు. "ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి, తమ తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇది కేవలం నిరసన మాత్రమే కాదు... అబద్ధాలు, మోసాలను చూస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలు మౌనంగా ఉండరనే బలమైన సందేశం ఇది" అని జగన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనడం, మోసపోయిన ప్రజల బాధ, నిరాశ, ప్రతిఘటనలకు అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. "ఈరోజు అణగారిన ప్రజలతో పాటు నిలబడి, ఈ నిజాన్ని వినిపించడానికి భుజం భుజం కలిపి నిలబడిన ప్రతి వైసీపీ నాయకుడికి, కార్యకర్తకు, పౌరుడికి నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని జగన్ పేర్కొన్నారు. న్యాయం, ఆత్మగౌరవం, ప్రజల హక్కులు, వారి ప్రయోజనాల కోసం తమ పోరాటం మరింత బలపడుతుందని స్పష్టం చేశారు. తమ పోరాటం ప్రజా సమస్యల పరిష్కారం దిశగా మరింత ఉద్ధృతంగా కొనసాగుతుందని జగన్ తెలిపారు.

## తొక్కిసలాట ఘటనపై

# స్పందించిన సీఎం చంద్రబాబు

ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. మరోవైపు.. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి బౌరింగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కర్ణాటక సీఎం సిద్దరామయ్య పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇక ఈ ఘటనపై డిప్యూటీ సీఎం, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ స్పందించారు. ఈ ఘటనపై ఆయన ప్రజలను క్షమాపణలు కోరారు. అయితే ఈ విజయోత్సవ ర్యాలీకి భారీగా ప్రజలు హాజరయ్యారన్నారు. వారిపై పోలీసులు ఎటువంటి లాఠీ ఛార్జ్ చేయలేదని స్పష్టం చేశారు. ఇక ఈ ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య ఇంత అని ఆయన చెప్పలేనన్నారు. ఎందుకంటే.. క్షతగాత్రులను వైద్యులు చికిత్స అందిస్తున్నారని.. ఈ నేపథ్యంలో వారిని ప్రశ్నలతో వేధించలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ విజయోత్సవ ర్యాలీకి భారీగా పోలీసులను మోహరించామని చెప్పారు. కానీ ఈ తరహా ఘటన చోటు చేసుకోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇక మంగళవారం జరిగిన ర్యాలీ మాత్రం సజావుగానే సాగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమం కేవలం 10 నిమిషాల్లోనే ముగిసిపోయేదన్నారు. కానీ లక్షలాది మంది ఈ ర్యాలీకి విచ్చేశారన్నారు. మరోవైపు ఈ తొక్కిసలాట ఘటనపై ప్రతిపక్ష బీజేపీ.. సిద్దరామయ్య ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఈ ర్యాలీకి భారీగా ప్రజలు తరలి వస్తారని తెలిసినా.. అందుకు తగ్గ ఏర్పాట్లు చేయక పోవడం వల్లే ఈ ఘటన చోటు చేసుకుందని బీజేపీ నేతలు ఆరోపించారు.

# సైన్యంపై గతంలో చేసిన వ్యాఖ్యలపై విచారణ

ఇదంతా యావత్ దేశం గమనిస్తోంది" అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపడంతో పాటు విమర్శలకు దారితీశాయి. రాహుల్ వ్యాఖ్యలు సైన్యాన్ని అవమానించేలా ఉన్నాయంటూ కొందరు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆయనపై అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. "భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(%ఋ%) ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా మాట్లాడే హక్కు కల్పించింది. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ, వాక్ స్వాతంత్ర్యానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. దేశ సైనికులను కించపరిచే హక్కు ఎవరికీ లేదు" అని న్యాయస్థానం పేర్కొంటూ రాహుల్ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

# బెంగళూరు తొక్కిసలాటపై స్పందించిన పవన్ కళ్యాణ్

బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు విజయోత్సవ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా 40 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్స్ వేధికగా స్పందించారు. విజయోత్సవంలో తొక్కిసలాట జరగటం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. తొక్కిసలాటలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తోందన్నారు. ఈ ఘటన చాలా హృదయ విదారకమైనది అని పేర్కొన్నారు. మరణించిన వారిలో పిల్లలు కూడా ఉండటం మరితం బాధిస్తోందని అన్నారు. వేడుకలు చేసుకోవాల్సిన సమయం ఇంత విషాదంగా మారడం చాలా దురదృష్టకరం అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఇదిలా ఉంటే కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మృతుల కుటుంబాలకు క్షమాపణలు చెప్పారు. విధుల్లో 5వేల మంది పోలీసులు ఉన్నారని తెలిపారు. మృతులకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. లక్షలాది మంది అభిమానులు తరలివచ్చారని, పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

## ఎర్రగడ్డ ఘటనపై ప్రభుత్వం సీరియస్..

# ఫుడ్ కాంట్రాక్టర్, ఆర్ఎంవో డాక్టర్ సస్పెండ్

తిన్న తరవాత డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో రోగులకు వాంతులు, విరేచనాలు అయ్యాయి. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం మరియు ఇతర సమస్యలతో తీవ్ర అనారోగ్యానికి గురై మంగళవారం చనిపోయాడు.

## 2027 మార్చి 1నుంచి జనగణన

# - దానితోపాటే కులగణన- కేంద్రం నోటిఫికేషన్

### 2027 మార్చి 1 నుంచి జనగణన- ప్రతికూల వాతావరణం కలిగిన ప్రాంతాల్లో 2026 అక్టోబర్ 1 నుంచే ప్రక్రియ- దీని ఆధారంగానే లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన- దక్షిణాది రాష్ట్రాలకు 26 సీట్లు మైనస్!

జనగణనపై కేంద్ర ప్రభుత్వం కీలక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తదుపరి దేశవ్యాప్త జనగణనను 2027 సంవత్సరంలో నిర్వహిస్తామని వెల్లడించింది. ఈసారి జనగణనతో పాటే తొలిసారిగా కులగణన కూడా నిర్వహిస్తామని తెలిపింది. బుధవారం విడుదల చేసిన అధికారిక నోటిఫికేషన్‌లోనూ ఈవిషయాన్ని ప్రస్తావించింది. నోటిఫికేషన్ ప్రకారం, జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. దీనికి సూచన తేదీగా 2027 మార్చి 1ని పరిగణించనున్నారు. అయితే లడఖ్, జమ్మూ కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి మంచుతో కప్పబడిన, సమకాలీకరించని ప్రాంతాల్లో ముందుగానే జనాభా గణనను నిర్వహిస్తారు. ఇలాంటి ప్రాంతాల్లో జనగణన నిర్వహణకు సూచన తేదీగా 2026 అక్టోబర్ 1ని నిర్ణయించారు. 2027లో కుల గణనతో పాటు జనగణన నిర్వహించే వివరాలతో 2025 జూన్ 16న అధికారిక గెజిట్‌ను భారత ప్రభుత్వం ప్రచురిస్తుందని తెలుస్తోంది.

ఈసారి జనగణన ఎందుకు ముఖ్యమైంది?

1948 జనాభా లెక్కల చట్టం, 1990 జనాభా లెక్కల నియమాల ప్రకారం ప్రతి పదేళ్లకోసారి జనగణన నిర్వహిస్తుంటారు. 2027లో జనగణనతో పాటే కులగణన నిర్వహిస్తారు. జాతీయ జనాభా లెక్కల ప్రక్రియలో కులాల గణనను భాగంగా చేయడం ఇదే తొలిసారి. కులగణన సమాచారం ఆధారంగా భారత ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను తీసుకోవచ్చని రాజకీయ పార్టీలు, పలు రాష్ట్ర ప్రభుత్వాలు వాదించాయి. ఆ మేరకు ప్రభుత్వ విధానపరమైన ప్రణాళికలను, సంక్షేమ కార్యక్రమాలను రూపొందించొచ్చని సూచించాయి. ఈ నేపథ్యంలో జనగణనతో పాటే కులగణన నిర్వహణకు అంగీకారం తెలుపుతూ కేంద్ర సర్కారు నుంచి ప్రకటన వెలువడింది.

2021లోనూ జనగణనకు ఏర్పాట్లు చేయగా ఏమైందంటే?

మన దేశంలో చివరిసారిగా 2011లో జనగణన జరిగింది. 2010లో రూపొందించిన ఇళ్ల జాబితా ప్రకారం 2011 తొలినాళ్లలో జనగణనను నిర్వహించారు. 2011లో జరిగిన జనగణన ప్రకారం మన దేశ జనాభా 121 కోట్లకుపైనే. జనాభా 17.7 శాతం మేర పెరిగిందని అప్పట్లో గుర్తించారు. 2021లోనూ జనగణన నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. 2020 ఏప్రిల్ నుంచి సమాచార సేకరణ ప్రక్రియను ప్రారంభించాలని భావించారు. అయితే కరోనా మహమ్మారి వ్యాప్తి, లాక్‌డౌన్ల నేపథ్యంలో ఆ ప్రక్రియను వాయిదా వేశారు.

లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన

2027లో జనగణన ప్రక్రియ పూర్తయ్యాక ఆ సమాచారం ఆధారంగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన చేసే అవకాశం ఉంది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను కొత్త జనసంఖ్యకు అనుగుణంగా అప్‌డేట్ చేస్తారు. దీంతో వివిధ రాష్ట్రాల్లోని లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్యలోనూ మార్పు రానుంది. ప్రతి ఎంపీ లేదా ఎమ్మెల్యే దాదాపు ఒకే సంఖ్యలో ప్రజలకు ప్రాతినిధ్యం వహించేలా ఈ మార్పులు జరుగుతాయి. రాజ్యాంగం ప్రకారం ప్రతీ జనాభా లెక్కల తర్వాత లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. కానీ 1976 నుంచి ఈ ప్రక్రియను ఆపేశారు. దీనికి కారణం అప్పట్లో భారత ప్రభుత్వం జనాభా నియంత్రణను ప్రోత్సహించాలని భావించింది. అధిక జనన రేటు కలిగిన రాష్ట్రాలు ఎక్కువగా ఉత్తరాదిలో ఉన్నాయి. జనాభాను నియంత్రణలో ఉంచిన దక్షిణాది రాష్ట్రాల కంటే ఉత్తరాది రాష్ట్రాలు ఎక్కువ లోక్‌సభ, అసెంబ్లీ సీట్లను పొందకుండా నిరోధించాలని నాటి కేంద్ర సర్కారు కోరుకుంది.

### 2026లో తొలగిపోనున్న ఫ్రీజ్

నియోజకవర్గాల పునర్విభజనపై ఉన్న ఫ్రీజ్ తొలుత 1976 నుంచి 2001 వరకు అమలైంది. 2001లో జనగణన నిర్వహించిన తర్వాత నియోజకవర్గ సరిహద్దులు, ఎస్సీ, ఎస్టీల రిజర్వ్ సీట్ల సంఖ్యను అప్‌డేట్ చేశారు. అంతే తప్ప మొత్తం సీట్ల సంఖ్యను మార్చలేదు. 2001 అనంతరం ఈ ఫ్రీజ్ వ్యవధిని 2026 వరకు పొడిగించారు. 2026లో ఆ ఫ్రీజ్ తొలగిపోనుంది. అందుకే 2027లో జనగణన నిర్వహించి, ఆ వెంటనే నియోజకవర్గాల పునర్విభజన చేసే అవకాశం ఉంది.

### లోక్‌సభ సీట్ల సంఖ్య 848కి పెంపు?

1971 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభలో 543 సీట్లు ఉన్నాయి. నాటితో పోలిస్తే, మన దేశ జనాభా రెట్టింపు అయింది. ఆ మేరకు లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 848కి పెరగొచ్చని 2019లో నిర్వహించిన ఒక అధ్యయనంలో గుర్తించారు. 888 మంది ఎంపీలకు సీట్లతో కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించారు.

# ఆర్సీబీ విక్టరీ సంబరాల్లో విషాదం- తొక్కిసలాటలో పదకొండు మంది మృతి!

మొదటి పేజి తరువాయి

### చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట- పదకొండు మంది మృతి!

అమరావతి : రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విక్టరీ సంబరాల్లో తీవ్ర విషాదం నెలకొంది. చిన్నస్వామి స్టేడియంలో విక్టరీ సంబరాల నేపథ్యంలో పెద్ద ఎత్తున ఫ్యాన్స్ అక్కడికి చేరుకున్నారు. పాసులు లేని వాళ్లు కూడా రావడం వల్ల క్రౌడ్ పెరిగింది. ఈ క్రమంలో స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పదకొండు మంది మరణించారు. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. 17 ఏళ్ల తర్వాత ఐపీఎల్?లో ఆర్సీబీ ఛాంపియన్?గా నిలవడం వల్ల ఈ విక్టరీని పెద్ద ఎత్తున సెలబ్రేట్ చేయాలని ఫ్రాంచైజీ నిర్ణయించింది. ఈ క్రమంలోనే బెంగళూరు నగరంలో బస్ పరేడ్ ఆ తర్వాత చిన్నస్వామి స్టేడియంలో కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



ఆటగాళ్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్?కి ఫ్రీ పాసులు అందించనున్నట్లు మేనేజ్?మెంట్ సోషల్ మీడియాలో పేర్కొంది. ఈ క్రమంలోనే పాసులు లేని అభిమానులు కూడా భారీ ఎత్తున స్టేడియానికి తరలి వచ్చారు. భద్రతా బలగాలు ఉన్నప్పటికీ క్రౌడ్ ఎక్కువవ్వడం వల్ల పరిస్థితి కంట్రోల్ తప్పింది. గేట్ నెం18 వద్ద తొక్కిసలాట జరిగింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. అయినప్పటికీ ఈ ఘటనలో పదకొండు మంది మృతి చెందగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. మరోవైపు ఈ ఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. తొక్కిసలాట ఘటనపై అభిమానులకు ఆయన క్షమాపణలు తెలిపారు. భారీ స్థాయిలో అభిమానులు రావడం వల్లే ఈ ఘటన జరిగిందని అన్నారు. ఈ పరిస్థితితో తీవ్ర ఆగ్రహానికి గురైన అభిమానులు స్టేడియం బయట ఓ కారు అద్దాలు ధ్వంసం చేశారు. బీసీసీఐ రియాక్షన్ ఈ తొక్కిసలాటపై విచారం వ్యక్తం చేసింది. విజయోత్సవానికి మరింత మెరుగైన రీతిలో ప్రణాళికలు చేయాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేసింది. క్రికెటర్లను చూసేందుకు అభిమానులు పోటీపడతారనే విషయం అందరికీ తెలుసునని విజయోత్సవం నిర్వాహకులు ముందుజాగ్రత్త చర్యలు, అభిమానుల భద్రతకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాల్సిందని కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. కానీ ఏర్పాట్లలో లోపాలు ఉన్నట్లు కనిపిస్తోందని వివరించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఈ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం

మొదటి పేజి తరువాయి

మంత్రి కె. పార్థసారథి విలేకర్ల సమావేశంలో వివరించారు. శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం, చిత్తూరు జిల్లాలోని కుప్పంలో ఎన్టీఆర్ సుజల కింద నీటి శుద్ధి చేసే ప్లాంట్‌లకు వయబులిటీ ఫండ్ ఇవ్వాలని నిర్ణయించారు. ఆ క్రమంలో ఉద్దానంకు రూ. 5.75 కోట్లు, కుప్పంకు రూ. 8.22 కోట్లు కేటాయించనున్నారు. ఉద్దానం, కుప్పంలో ప్రజలకు రూ. 2 కే 20 లీటర్లు తాగునీరు సరఫరా చేయాలని నిర్ణయం తీసుకుంది. వన్ టైం సెటిల్‌మెంట్ కింద వయబిలిటీ ఫండ్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. 2025, ఫిబ్రవరి 1వ తేదీ నాటికి యావ జీవ శిక్ష పడిన 17మంది ఖైదీలకు క్షమాభిక్ష పెట్టి విడుదల చేయాలని నిర్ణయించింది. సత్ప్రవర్తన కల్గినందున 17 మంది యావజ్జీవ ఖైదీలకు క్షమాబిక్ష ప్రసాదించాలని నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనల ప్రకారం ఖైదీల విడుదలపై నిర్ణయం తీసుకుంది.

ఏపీఎస్పీలో 248 మంది కానిస్టేబుళ్లకు, హెడ్ కానిస్టేబుళ్లకు పదోన్నతి కల్పిస్తూ నిర్ణయించింది.

వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్చుతూ మంత్రివర్గం ఆమోదించింది.

ఫ్యాక్టరీల్లో మహిళా ఉద్యోగులకు ఇకపై రాత్రి పూట కూడా విధులు నిర్వహించేందుకు పూర్తి రక్షణతో చట్ట సవరణలు చేసింది. కార్మిక చట్టాలు సరళంగా ఉంటే పెట్టుబడులు కూడా అధికంగా



వస్తాయని మంత్రి మండలి అభిప్రాయపడింది. ఫ్యాక్టరీల్లో పని చేసే మహిళలకు ప్రస్తుతం ఒవర్ టైం 50 లేదా 75 గంటలు మాత్రమే పని చేసే అవకాశం ఉండేది. ఇకపై మహిళలు క్వాటర్‌లో 144 గంటలు ఒవర్ టైం చేసేందుకు నిబంధనలు మార్చుతూ చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి ప్రోత్సహించడం కోసం నిబంధనలను సైతం సవరించామని స్పష్టం చేసింది. విశాఖపట్నంలోని హరిత హోటల్‌లో యాత్రీ నివాస్‌ను అధునీకరించేందుకు పర్యాటక రంగం చేసిన ప్రతిపాదనకు రూ. 13 కోట్ల 50 లక్షల ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలోని హరిత హోటల్ ఆధునీకరణకు టూరిజం శాఖ ఇచ్చిన ప్రతిపాదనలకు సైతం ఆమోదించింది. గత ప్రభుత్వం హరిత హోటల్ అభివృద్ధి పనులకు రూ. 4.5 కోట్లుగా నిర్ణయించి అంచనాలను రూ. 13.5 కోట్లకు పెంచింది. దీంతో హరిత హోటల్ అభివృద్ధి కోసం రూ.13.50 కోట్ల నిధుల విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధానిలో క్వాంటం కంప్యూటర్, కృత్రిమ మేధ సంస్థల ఏర్పాటునకు మంత్రి మండలి ఆమోదించింది. క్వాంటం కంప్యూటర్, ఏఐ సంస్థల ఏర్పాటునకు అమరావతిలో 50 ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. క్వాంటం కంప్యూటింగ్, ఏఐలో రాబోయే 5 నుంచి 10 ఏళ్లలో ఏపీ నెంబర్ వన్ స్థానానికి చేరడమే లక్ష్యమని కేబినెట్ స్పష్టం చేసింది. క్వాంటం కంప్యూటింగ్, ఏఐ సంస్థల్లో స్కూళ్ల నుంచి యూనివర్సిటీ వరకు విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన విశాఖలో 5 లక్షల మందితో యోగా దే నిర్వహించాలని నిర్ణయం. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో అత్యధిక మందితో యోగా చేయించి గిన్నిస్ బుక్ రికార్డు నెలకొల్పాలని నిర్ణయం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్కోటి చొప్పున ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటునకు మంత్రి వర్గం ఆమోదం. ఎంఎస్ఎంఈ పార్కుల్లో మౌలిక సదుపాయాల కోసం అవసరమైన బడ్జెట్ విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఏడాదిలో 25 ఈ-కేబినెట్లు నిర్వహించినందుకు సీఎం చంద్రబాబుకు కేబినెట్ అభినందనలు తెలిపింది. అలాగే ఈ ఏడాది పాలనలో అనేక సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు కేబినెట్ అభినందించింది.

# ప్రజాస్వామ్యానికి కొత్త దిశను ఇచ్చిన రోజు జూన్ 4: అచ్చెన్నాయుడు

మొదటి పేజి తరువాయి

తొలి ఏడాదిలోనే అసాధారణ కృషి చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. "రాష్ట్రంలో ఏ శాఖను పరిశీలించినా అప్పులు, అర్జీలే దర్శనమిచ్చే దుస్థితి నుంచి బాధ్యతలు స్వీకరించిన మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ప్రతిష్ఠ, అనుభవం, కఠోర శ్రమతో మొదటి సంవత్సరంలోనే 700కు పైగా అభివృద్ధి, సంక్షేమ హామీలను అమలు చేసింది" అని మంత్రి వివరించారు. ప్రభుత్వం చేపట్టిన పలు కీలక కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. "తొలి నెలలోనే రూ.3 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచాం. పేదవారి ఆకలి తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించాం. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. రికార్డు స్థాయిలో 54 లక్షల టన్నుల ధాన్యం సేకరించి, రైతులకు 24 గంటల్లోనే డబ్బులు చెల్లించాం" అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అంతేకాకుండా, 20 వేల కిలోమీటర్ల రోడ్లను గుంతలు లేకుండా మరమ్మతులు చేశామని, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునఃప్రారంభించామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందికరంగా మారిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయ రంగానికి కొత్త ఊపునిచ్చామని అన్నారు. మత్స్యకార భరోసా కింద వేట నిషేధ భృతిని



రూ.20 వేలకు పెంచామని, సేద్యానికి ఉచిత విద్యుత్, ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్‌ను, 80 శాతం రాయితీతో రైతులకు విత్తనాలను పంపిణీ చేశామని గుర్తుచేశారు. రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, తద్వారా 6 లక్షల ఉద్యోగాల కల్పనకు బాటలు వేశామని చెప్పారు. "ఇలా ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా కూటమి ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు సాగుతోంది" అని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రభుత్వ పనితీరు వల్ల నేడు పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొందని, గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, రాత్రి వేళల్లో మహిళలు క్షేమంగా ఇళ్లకు చేరుకుంటున్నారని, యువత మాదకద్రవ్యాలకు దూరమయ్యారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. పాలనలో వినూత్నంగా 'మిత్ర-వాట్సాప్ గవర్నెన్స్', డ్రోన్ల వినియోగం వంటి సంస్కరణలు తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఈ విజయాలన్నీ ప్రజల భాగస్వామ్యం వల్లే సాధ్యమయ్యాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "మీ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అవిశ్రాంతంగా పనిచేస్తుంది. రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములై తెలుగువారి కీర్తిని మరోసారి ప్రపంచానికి పరిచయం చేద్దాం" అని అచ్చెన్నాయుడు

# వెన్నుపోటు దినం నిర్వహించిన వైసీపీ

మొదటి పేజి తరువాయి

అంటూ ఏపీ కాంగ్రెస్ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన నేపథ్యంలో, ఇవాళ వైసీపీ వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడంపై షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. వైసీపీ నిర్వహించే 'వెన్నుపోటు దినం' కార్యక్రమానికి ఎలాంటి అర్థం లేదని, రక్త సంబంధాన్ని అడ్డుపెట్టుకొని అవసరాలకు, పాదయాత్రలకు వాడుకొని వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఎవరిదో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆమె పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి చురకలంటించారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంటే, వాటిపై విపక్ష నేతగా పోరాడాల్సిన జగన్ పూర్తిగా విఫలమయ్యారని షర్మిల విమర్శించారు. "ఏడాది కాలంగా చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడుస్తుంటే, మళ్లీ అరచేతిలో వైకుంఠం చూపిస్తూ, పథకాలు అమలు చేయకుండా కాకమ్మ కథలు చెబుతుంటే, ప్రజల పక్షాన ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేత జగన్ అసెంబ్లీకి వెళ్లకుండా, కూటమి హామీలపై గళం విప్పకుండా ఇంట్లో ప్రెస్ మీట్‌లు పెట్టి ప్రతిపక్ష హోదా కోసం మారాం చేయడం కూడా వెన్నుపోటే" అని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. లిక్కర్ స్కాంకు మీరే ఆద్యులని కూటమి దర్యాప్తు చేస్తుంటే, ఆన్‌లైన్‌లో కాకుండా నగదు రూపంలో జరిగిన మద్యం అమ్మకాలపై అసెంబ్లీ సాక్షిగా విచారణకు సిద్ధమని చెప్పే దమ్ము లేకుండా నిరసనలు చేయడం "దొంగే... దొంగ దొంగ అని అరిచినట్లుంది" అని షర్మిల తప సోదరుడు జగన్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### చంద్రబాబు సర్కార్‌పై నిప్పులు

ఇక, చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను 'ఆంధ్రప్రదేశ్ ప్రజా వంచన దినం'గా షర్మిల అభివర్ణించారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేసిన రోజు ఇది అని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. "పునర్ నిర్మాణం పేరుతో సంవత్సరం పాటు కాలయాపన చేసి, రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామంటూ ప్రజల చెవుల్లో కాలీఫ్లవర్లు పెట్టారు. ఎన్నికల ముందు ఊదరగొట్టిన సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా గాలికి వదిలేశారు. అప్పుల సాకు చూపి అభివృద్ధి కార్యక్రమాలను అటకెక్కించి, నిధులు లేవంటూ ప్రజా సంక్షేమానికి మంగళం పాడారు" అని షర్మిల విమర్శించారు. కరెంటు బిల్లుల మోత మోగిస్తూ





సామాన్యుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన హామీల ప్రస్తావనే లేదని, ప్రత్యేక హోదా గురించి కేంద్రాన్ని అడిగే ధైర్యం కూడా చంద్రబాబుకు కొరవడిందని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుంటే నోరు మెదపడం లేదని, విశాఖ ఉక్కును కాపాడతామని హామీ ఇచ్చి, 4 వేల మంది కార్మికులను రోడ్డున పడేశారని ఆరోపించారు. వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపి ముస్లింలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్లపై అదిరిపోయే అప్డేట్..

మొదటి పేజి తరువాయి

ఖమ్మం జిల్లా: ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. ఇవాళ(బుధవారం) ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని గత కేసీఆర్ ప్రభుత్వంలో అప్పుల్లోకి నెట్టారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. ధనిక రాష్ట్రంలో రూ.8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసి పోతే.. ప్రతి నెల రూ.6,500 కోట్ల వడ్డీని తమ ప్రభుత్వం కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా పేదోళ్ల గురించి మొసలి కన్నీరుని ఇందిరమ్మ ప్రభుత్వం కార్చబోదని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని మండిపడ్డారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఊకదంపుడు ఉపన్యాసాలు, కాలయాపన చేసే కబుర్లు చెపితే ప్రజలు నమ్మరని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఆయన కుటుంబ సభ్యులు కట్టుకున్న ప్యాలెస్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు నివసించే బంగ్లాల మీద పెట్టిన ఖర్చు, శ్రద్ధ పేదవారి ఇంటి మీద ఎందుకు పెట్టలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో రూపాయి ఖర్చు పెడితే రాజకీయంగా ఏం లాభం వస్తోందనే ఆలోచించారని అన్నారు. పేదవారికి ఖర్చు పెట్టే ప్రతి రూపాయి వారికి అందుతుందా లేదా అని కూడా కేసీఆర్ కనీసం ఆలోచించలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

# సంపాదకీయం

## ఖరీఫ్ ప్రణాళిక ఏదీ

కోటిన్నర ఎకరాల సాగు భూమి, 60 లక్షల మంది రైతులు ఉన్న ఒక రాష్ట్రానికి సమగ్ర వ్యవసాయ విధానమే ఇప్పటి వరకూ లేదని మీకు తెలుసా? బహుళ పంటలు పండే నేలలున్న ఒక రాష్ట్రం మోనో క్రాపింగ్ వైపు పరుగులు తీస్తుందనీబీ రాష్ట్రానికి అవసరమైన అనేక వ్యవసాయ ఉత్పత్తులను ఇతర దేశాల నుండీ, ఇతర రాష్ట్రాల నుండీ దిగుమతి చేసుకుంటున్నదనీ మీకు తెలుసా? దేశం మొత్తంలో గత ఐదేళ్లుగా సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయని ఏకైక రాష్ట్రం, గత నాలుగేళ్లుగా వ్యవసాయ శాఖ వార్షిక ప్రణాళిక కూడా విడుదల చేయని రాష్ట్రం ఏదో మీకు తెలుసా? మొత్తం సాగుదారులలో 36 శాతం కౌలు రైతులే ఉన్న రాష్ట్రం ఏదో మీకు తెలుసా? వీటన్నిటికీ ఒకే జవాబు: తెలంగాణ! ఈ సారి నైరుతి ఋతుపవనాలు పది రోజుల ముందుగానే రాష్ట్రానికి వచ్చేశాయి. చాలా జిల్లాలలో వానలు కురుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా వ్యవసాయ రంగంపై దృష్టి సారించాల్సిన సందర్భం ఇది. కానీ జరుగుతున్నది గమనిస్తే ప్రభుత్వం, ముఖ్యంగా వ్యవసాయశాఖ పనితీరు అంచనాలకు అనుగుణంగా లేదు. గత ప్రభుత్వ పాలనా నిర్వాకాల వల్ల రాష్ట్రానికి నిధుల కొరత ఎంతైనా ఉండవచ్చు. కానీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితులు బేరీజు వేయకుండా, ప్రాధాన్యతలు నిర్ణయించుకోకుండా ముందుకు సాగుతున్నది. వృద్ధ, ఒంటరి, వితంతు, బీడీ కార్మిక మహిళలకు, రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాల మహిళలకు ఆసరా పెన్షన్‌లు ఇవ్వడానికి నిధుల కొరత ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ అందాల సుందరి ఎంపిక పోటీలను మాత్రం ధూమ్ ధామ్‌గా నిర్వహించింది. ఫలితంగా ఆరోపణలు, విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం సాధించిందేమిటి? 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటిసారి ఈ రబీ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయంగా అందిస్తున్న ఎకరానికి రూ.6వేల సహాయం కూడా ఇప్పటికీ అనేకమంది రైతులకు అందనేలేదు. రైతు భరోసా పెట్టుబడి సహాయం కౌలు రైతులకు కూడా అందిస్తామని ఇచ్చిన హామీ అసలు అమలుకు నోచుకోలేదు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇరవై రోజులు పనిచేసి ఉండాలన్న నిబంధన వల్ల, భూమిలేని వ్యవసాయ కూలీలందరికీ కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందనేలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రబీ సీజన్‌లో కూడా ధాన్యం కొనుగోలు చేస్తున్నా, రైతులు తెచ్చిన ధాన్యానికి కనీస మద్దతు ధర మాత్రమే చెల్లిస్తున్నది తప్ప, రైతులకు హామీ ఇచ్చిన విధంగా సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇప్పటికీ ఒక్కరికీ వేయలేదు. రబీ సీజన్‌లో వరిని ప్రోత్సహించడం మంచిది కాదని రైతు స్వరాజ్య వేదిక, ఇంకా ఇతర నిపుణులు స్పష్టంగా చెప్పినా ప్రభుత్వం ముందుకే వెళ్ళింది. ఫలితంగా ఈ సీజన్‌లో సన్న ధాన్యం సాగు భారీగా పెరిగిపోయింది. ఈ సీజన్‌లోనూ ప్రభుత్వం ధాన్యం సేకరణ చేస్తుంది కానీ, బోనస్ చెల్లించడం లేదు. ఇందుకు కారణం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడమే. ఈ విషయం కూడా మేము ఆ రోజే స్పష్టంగా ప్రకటించాం. వరికి బదులుగా ఇతర పంటలకు బోనస్ చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. మేము హెచ్చరించిన విధంగానే ఇప్పుడు జరిగింది. వరి సాగు చేసిన రైతులు, భూగర్భ జలాలు ఎండిపోయి, పంటలు ఎండిపోయి నష్టపోయారు. ఇప్పుడు అకాల వర్షాలతో పంటలు తడిచి నష్టపోతున్నారు. బోనస్ కూడా అందడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 ఖరీఫ్ నుండీ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన , కొన్ని పంటలకు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (%ఔదీజXూ%) అమలును నిలిపి వేసింది. ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందుతుందన్న భరోసా లేకుండా పోయింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన అభయ హస్తం మేనిఫెస్టోలో రాష్ట్రంలో అన్ని పంటలు కవర్ అయ్యేలా సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. పైగా రైతులు చెల్లించాల్సిన పంటల బీమా ప్రీమియం కూడా తానే చెల్లిస్తానని హామీ ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 2024 ఖరీఫ్, 2024%-%2025 రబీ సీజన్‌లలో పంటల బీమా పథకాన్ని అమలు చేయలేదు. ఈ సీజన్‌లో పంటల బీమా పథకం అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని మీడియాలో వార్తలు వచ్చాయి గానీ, పంటల బీమా పథకానికి సంబంధించిన నోటిఫికేషన్ రాష్ట్ర వ్యవసాయశాఖ ఇప్పటి వరకూ విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ వెంటనే పంటల బీమా పథకం నోటిఫికేషన్ విడుదల చేయాలి. కౌలు రైతులకు కూడా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి. రైతులు జులై 31 వరకూ పంటల బీమా పథకంలో నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది కనుక, రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులు, పోడు రైతులు, అసైన్డ్ రైతులతో సహా, వాస్తవ సాగుదారుల పేర్లు ఈ ఖరీఫ్ సీజన్‌లో నమోదు చేసి, వారికి పంటల బీమా పథకం వర్తించేలా చేయాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత పదహారు నెలల్లో భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు మూడు సందర్భాలలో ఎకరానికి రూ.10వేల పరిహారం చెల్లించినా, ఆ పరిహారం కూడా వ్యవసాయం చేయని భూ యజమానులకు అందింది తప్ప, సాగు చేసి నష్టపోయిన కౌలు రైతులకు అందలేదు. ఈ అన్యాయాన్ని సరిచేయాలి. కౌలు రైతుల గుర్తింపుపై ప్రభుత్వంలోనూ బయటా చాలా చర్చలు జరుగుతున్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా కౌలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు. మంత్రులు నిర్వహించిన జిల్లాల ప్రజాభిప్రాయ సేకరణలో కూడా కౌలు రైతులను గుర్తించి వారికి సహాయం చేయాలని

# రష్యాకు తత్వం బోధపడాలి!



శాంతి సాధన కోసం తుర్కియేలో రష్యా%-%ఉక్రెయిన్‌ల మధ్య చర్చలకు 24 గంటల ముందు 'ఆపరేషన్ స్పైడర్స్ వెబ్' పేరిట ఉక్రెయిన్ ప్రయోగించిన వందలాది డ్రోన్లు ఆదివారం రష్యా సైనిక స్థావరాలు అయిదింటిలో భారీ విధ్వంసం సృష్టించగలిగాయి. మరోవైపు రష్యా అంతకుముందూ, ఆ తర్వాతా ఉక్రెయిన్ నగరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఇలా పరస్పర దాడుల నేపథ్యంలో సోమవారం జరిగిన చర్చలు సహజంగానే గంటన్నరలో ముగిశాయి. కరచాలనాలు లేకుండా, కాల్పుల విరమణ ఊసెత్తకుండా యుద్ధఖైదీల మార్పిడిపై ఒప్పందం కుదుర్చుకుని రెండు బృందాలూ నిష్క్రమించాయి. అయిదు స్థావరాలపై ఉక్రెయిన్ దాడులకు ప్రయత్నించిన మాట వాస్తవమే అయినా మూడు చోట్ల దాడుల్ని నిరోధించగలిగామని రష్యా చెప్పుకుంటోంది. అందుకు భిన్నంగా తమ డ్రోన్లు రష్యాలోని 41 బాంబర్ విమానాలను ధ్వంసం చేశాయని ఉక్రెయిన్ వివరిస్తోంది. దానికి వేలకోట్ల నష్టం వాటిల్లిందని చెబుతోంది. రష్యా దాడుల పర్యవసానంగా ఈ మూడేళ్ల కాలంలో ఉక్రెయిన్ సైన్యం వేలాదిమందిని కోల్పోయింది. ఇలాంటి నష్టాలను పెద్ద దేశం కనుక రష్యా భర్తీ చేసుకోగలుగుతోంది. అందుకే నల్లసముద్రంలో రష్యా దూకుడును తగ్గించేందుకు ఉక్రెయిన్ పూర్తిస్థాయిలో డ్రోన్‌లను నమ్ముకున్నట్టు కనబడుతోంది. యుద్ధం మొదలైన తొమ్మిది నెలల తర్వాత ఉక్రెయిన్ తొలిసారి 2022 డిసెంబర్‌లో రష్యా భూభాగంలో దాడులు మొదలు పెట్టింది. ఈ మూడేళ్ల కాలంలో తన స్థావరాలు, ఇంధన డిపోలు, యుద్ధ విమానాల గోడౌన్లు పటిష్టం చేసుకోవటంలో రష్యా శ్రద్ధ పెట్టిన మాట నిజమే అయినా ఉక్రెయిన్ సైతం డ్రోన్ల వినియోగంలో తన సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునే పనిలోబడింది. ఆ విషయంలో అది విజయవంతమైందని ఆదివారంనాటి దాడులు వెల్లడిస్తున్నాయి. ప్రత్యర్థి దేశం తమతో పోలిస్తే పిపీలకమని, తమది అగ్రరాజ్యం, సంపన్న దేశమని మిడిసిపడే పరిస్థితి వర్తమాన కాలంలో ఎవరికీ లేదని ఉక్రెయిన్ దాడి వెల్లడిస్తోంది. యుద్ధం తప్పనిసరైనప్పుడు అందుకు అనుగుణంగా లోతైన అధ్యయనం చేసి, ఎప్పటికప్పుడు తనను తాను తీర్చిదిద్దుకున్న పక్షమే దీటుగా నిలబడగలుగుతుంది. ఉక్రెయిన్ ఆ పని చేయగలిగిందని ఈ ఉదంతం నిరూపిస్తోంది. యుద్ధం ప్రారంభించిందీ, దాన్ని వద్దు వద్దని ఎంతమంది చెబుతున్నా వినకుండా కొనసాగిస్తున్నదీ రష్యాయే గనుక అది ప్రస్తుత నష్టానికి తనను తానే నిందించుకోవాలి. చర్చలు ప్రారంభమయ్యాకైనా గౌరవప్రదంగా కాల్పుల విరమణకు సిద్ధమై తన డిమాండ్లేమిటో చెబితే వాటిపై ఉక్రెయిన్ వైఖరేమిటో తేటతెల్లమయ్యేది. చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడినా, నిలిచిపోయిన యుద్ధాన్ని తిరిగి కొనసాగనీయరాదన్న ఆత్రుత అందరిలో వుండేది. అందువల్ల కొంత రాజీకి ఉక్రెయిన్‌ను ఒప్పించటానికి కూడా ప్రయత్నాలు సాగేవి. కానీ చర్చలకు ఒప్పుకున్నాక కాల్పుల విరమణ ఇంకా ఉనికిలోకి రాలేదన్న ఏకైక కారణంతో అది దాడుల్ని కొనసాగించింది. రష్యా దురాక్రమించిన భూభాగమంతా వెనక్కిస్తే తప్ప యుద్ధ విరమణ ఉండబోదని మొన్న జనవరి నెలాఖరున ఉక్రెయిన్ చెప్పటంతో ఆగ్రహించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆ దేశానికి ఇకపై అమెరికా నిఘా సమాచారం అందబోదని ప్రకటించారు. తాజా దాడులు గమనిస్తే ఉక్రెయిన్ ఆ అవరోధాన్ని కూడా అధిగమించగలిగిందని అర్థమవుతుంది. పైగా రష్యా గడ్డపైకి ట్రక్కుల్లో డ్రోన్లు తీసుకెళ్లి, లక్ష్యాలను చేరుకోగానే అవి ఒక్కసారిగా ఎగిరి యుద్ధ విమానాలను ధ్వంసం చేసేలా పథకం రచించింది. ఈ పరిణామానికి రష్యా ఎటూ ఆందోళన పడుతుంది. కానీ పాశ్చాత్య దేశాలు సైతం కంగారు పడక తప్పదు. ఎందుకంటే ఎవరి నిఘా సాయమూ లేకుండా చవగ్గా లభించే డ్రోన్లతో రష్యావంటి దేశంలో పెనువిధ్వంసం సృష్టించగలగటం మాటలు కాదు. తమ పొరుగునేవుండి, తమ ప్రోత్సాహంతో రష్యాను చీకాకు పర్చటానికి ముందుకొచ్చిన చిన్న దేశం సైనికంగా ఇంత పటిష్టం కావటం పాశ్చాత్య దేశాలు జీర్ణించుకోలేనిది. 2014 మొదట్లో ఉక్రెయిన్ అధ్యక్షుడిగా వుండిన విక్టర్ యెనుకోవిచ్ తమ కీలుబొమ్మ కాలేదని అతన్ని కుట్రపూరితంగా పడగొట్టి జెలెన్‌స్కీని ప్రతిష్టించింది పాశ్చాత్య దేశాలే. అందుకు అమెరికా సైతం దన్నుగా నిలబడింది. నాటోను తూర్పువైపు విస్తరించాలన్న ఆ దేశాల దురాలోచనే ఇందుకు కారణమని గ్రహించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్ దురాక్రమణకు తెరతీశారు. డ్రోన్ దాడుల్లో రష్యా కోల్పోయిన యుద్ధ విమానాలు టియూ%-%95, టియూ%-%160 విమానాలు. అవి క్రూయిజ్ క్షిపణుల్ని ప్రయోగించగల సామర్థ్యం వున్నవి. ఉక్రెయిన్ చెబుతున్నదే నిజమైతే రష్యా వైమానిక పాటవం 34 శాతం కోల్పోయిందని సైనిక నిపుణుల అంచనా. వీటిని తిరిగి సమకూర్చుకోవాలంటే వేలాది కోట్ల రూబుళ్ల వ్యయమవుతుంది. రష్యాకు తత్వం బోధపడినట్టేనా? తమ దాడులతోపాటు పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షల తీవ్రతను పెంచాలన్నది జెలెన్‌స్కీ వాదన. కానీ అమెరికా కనుసన్నల్లో నడిచే ఆ దేశాలు అందుకు సిద్ధపడలేవు. యుద్ధాన్ని ప్రారంభించటం సులభమే, కొనసాగించటమూ పెద్ద కష్టం కాదు. కానీ ముగించటం అత్యంత క్లిష్టమైనది. ఇరుపక్షాలకూ అప్పటికే యుద్ధం ప్రతిష్టాత్మకంగా మారిపోతుంది. విరమణకు సిద్ధపడితే దేశాన్ని పాదాక్రాంతం చేశారన్న అపఖ్యాతి వస్తుంది. అలాంటి అవమానాన్ని దిగమింగటానికి జెలెన్‌స్కీ సిద్ధంగా వున్నా పుతిన్ ససేమిరా అనటమే ప్రస్తుత సమస్య. ఇప్పటికే ఎంతో జాప్యం జరిగింది. కనుక ఈ యుద్ధం ఆపటానికి ప్రపంచ దేశాలు ప్రయత్నించాలి. తగిన హామీలిచ్చి పుతిన్‌ను ఒప్పించాలి.

# గద్దర్ అవార్డ్స్ ఎంపిక పారదర్శకమేనా.. పునః సమీక్ష చేయాల్సిందేనా?

ఏదైనా అవార్డుల ఎంపిక కోసం జ్యూరీ మెంబర్స్‌గా యాక్టివ్‌గా సినిమాల్లో పనిచేసే వారికంటే విశ్రాంత దర్శకులో, రచయితలో, సినిమాలపై అధ్యయనం చేసినవారో, సినీ విశ్లేషకులో ఎక్కువ శాతం జ్యూరీ మెంబర్స్‌గా నియమించబడుతారు.. ఒకవేళ వర్తమాన సినిమా వ్యక్తులు ఉన్నా కూడా, వారు పని చేసినటువంటి సినిమాను అవార్డు పోటీలో దరఖాస్తు చేయకూడదు. లేదా వారు జ్యూరీలో ఉండకూడదు.. కానీ గద్దర్ అవార్డ్స్ కోసం అప్లై చేసిన సినిమాల్లో పనిచేసిన ఆర్టిస్టులు, టెక్నిషియన్స్ సెలక్షన్ కమిటీ జ్యూరీ మెంబర్స్‌గా ఉండడం, కమిటీ వేసిన వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనం. వాస్తవానికి అలాంటి అవార్డులు చెల్లవు.

### ఇంజినీరింగ్‌లో డిమాండ్ ఉన్న కోర్సులు ఇవే..

ఉదాహరణకు గద్దర్ అవార్డు ప్రకటించిన ఓ సినిమాకు పాటలు రాసిన రచయిత, ఎంపిక చేసే జ్యూరీలో ఉన్నాడు. అప్పుడు ఆ సినిమా అనర్హతకు గురవుతుంది. అలా జరగకపోతే, ఈ అవార్డుల ఎంపిక పారదర్శకంగా జరగనట్లేనని రుజువు అవుతుంది. ఇలాంటి అవకతవకలు ఇంకా ఎన్ని ఉన్నాయో? దీర్ఘంగా పరిశీలిస్తే గానీ తెలియదు.. ఇక ఒక ప్రముఖ మెంబర్ తన రాజకీయ ఎజెండాతో, పట్టు పట్టి మరీ ఒక సినిమాకు అవార్డు వచ్చేలా ఒత్తిడి తెచ్చారట. ఇది పారదర్శకమా?

### వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి!

### సినిమాలు చూడకుండానే..

వాస్తవానికి న్యాయ నిర్ణేతలందరూ అన్ని సినిమాలను కలిసి కట్టుగా, పూర్తి సినిమాను శ్రద్ధగా చూసి, విధి విధానాలను పాటించి, సినిమాలో వివిధ అంశాలకు మార్కులు వేసి, వాటన్నింటిని జమ చేసి, సమిష్టిగా ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ అసలు జరిగిందా? జ్యూరీ సభ్యులందరూ కలిసి మొత్తం సినిమాలను పూర్తిగా వీక్షించారా? వీక్షించకుండానే, హాజరు అయినట్లు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టి 5 - 10 నిమి షాలు అక్కడి నుండి వెళ్లిపోవడం బాధ్యతారాహిత్యం కాదా? ఈ రకంగా అశ్రద్ధగా చేసిన సినిమాల ఎంపిక ఎలా చెల్లు బాటు అవుతుంది? కొన్ని సినిమాలకు అన్యాయం జరిగినట్లే కదా! మొత్తం సుమారు 1200 సినిమాలు పారదర్శకంగా చూసి అవార్డులు ఇవ్వాలనుకుంటే.. రోజుకు రెండు సినిమాలు చూసినా 600 రోజులు పడుతుంది. నెలా రెండు నెల్లల్లో సాధ్యపడే పనికాదు. ఇప్పుడు అన్ని సినిమాలు చూడకుండా ఎంపిక చేసినట్లే కదా! ఎలా చెల్లుతాయి?

అవినీతి ఆరోపణలు ఉన్నా.. ఈ అధికారులను బదిలీ చేయరా?

ఒక్కో ఏడాది.. 3 సినిమాలకే అవార్డులా?



2014 నుండి 2023 వరకు అవార్డులు ఇవ్వలేదని, వాటిని కూడా భర్తీ చేయాలని ఎవరు సలహా ఇచ్చారో కానీ, అది కూడా అర్థరహితంగా ఉన్నది. ఇస్తే అన్ని శాఖలకు న్యా యం చేయాలి లేదా 'గతం గతః' అని గత ప్రభు త్వం పై నెట్టివేసి, ప్రస్తుత పాలన లో మేం 2024 నుండి మొదలు పెట్టినం అంటే సరిపోయేది. ఇప్పు డు 10 సంవత్సరాలకు ఒకేసారి సంవత్సరానికి 3 సినిమా లు ఎంపిక చేసి అవార్డులు ప్రకటించడం అన్యాయం. ప్రతి సంవత్సరానికి, సినిమాలతో పాటుగా సినిమాల్లో పనిచేసిన వివిధ విభాగాలకు కూడా అవార్డులు ఇవ్వాలి కదా? ఈ రకంగా సంవత్సరానికి సుమారు 50 చొప్పున 10 సంవత్సరాలకు 500ల మంది నిపుణులు ఫిలిం అవార్డ్స్ కోల్పోయారు.

విద్య హక్కా.. అమ్మకానికి కొనే వస్తువా?

గద్దర్‌ని అవమానించినట్లు కాదా?

ఇక కమర్షియల్ సినిమాలకు అలవాటు పడ్డ ఎక్కువ శాతం సభ్యులు జ్యూరీలో ఉన్నప్పుడు, కళాత్మక, అర్థవంతమైన, సృజనాత్మక సహజ సిద్ధ సినిమాల విలువ వారికి ఏం తెలుస్తుంది? ఇది వారు ఎంపిక చేసిన సినిమాల లిస్ట్ చూస్తేనే అర్థం అయిపోతున్నది. వాళ్లకు ఎలాంటి సినిమాలకు అవార్డులు ఇవ్వాలో తెలియదని.. పక్కా కమర్షియల్ సినిమాలకు అవార్డులు ఇచ్చేదే ఉంటే, మొదలే తెలియ చేయనుండే, అవార్డుల కోసం అర్హత కలిగిన వారెందరో దరఖాస్తులు పెట్టేవారు కాదేమో.. గద్దర్ పేరు మీద అవార్డులు అని ప్రకటిస్తే, విలువలు కలిగిన సృజనాత్మక సినిమాల ఎంపిక అనుకొని భ్రమపడ్డారు. అలాంటి అత్యధిక డబ్బు సంపాదనే లక్ష్యంగా, అసాంఘీక కథాంశాలతో రూపొందించిన సినిమాలకు ఇచ్చే ఆ అవార్డుల పేరు, ప్రజా యుద్ధ నౌక, పేద ప్రజల గొంతుక ఐనా గద్దర్ పేరు ఎందుకు పెట్టాలి? ఎంపిక చేసిన సినిమాలకు గద్దర్ ఇమేజ్‌కి ఏమైనా పొంతన ఉన్నదా? ఆ మనిషిని గౌరవించాలనుకున్నారు కానీ ఈ నిర్ణయాల వల్ల, అవలంభించిన ప్రక్రియ వల్ల ఆయనకు అవమానమే జరిగింది. ఈ క్యాపిట లిస్టిక్ వ్యవస్థను అసహ్యించుకునే వ్యక్తి పేరు మీద క్యాపిటలిస్టిక్ సినిమాలకు అవార్డులు ఇస్తున్నారు. ఏ అవార్డులను ఆయన తిరస్కరించాడో, ఆయన మరణానంతరం ఆయన పేరు మీద ఆయన వ్యక్తిత్వానికి అసంబద్ధమైన అవార్డులు ఇస్తున్నారు.

తెలంగాణ సినిమా పాలసీ తేవాలి..

మహారాష్ట్రలో మరాఠీ సినిమాలను ప్రోత్సహించినట్లుగా, తెచ్చుకున్న తెలంగాణలో ఇక్కడి నేపథ్య సినిమాలకు అవా ర్డులు ఇచ్చి ప్రోత్సహించాలి. దానికంటే మొదలు.. ఒక ఫిల్మ్ ఇన్స్టిట్యూట్, లేదా ఉన్న యూనివర్శిటీస్‌లో ఫిల్మ్ ప్రొడక్షన్ మేనేజ్మెంట్, క్రాఫ్ట్ మెన్‌షిప్ కోర్సులు పెట్టాలి. సబ్మిట్ చేసిన ప్రాజెక్ట్‌ని ఎంపిక చేసి %చీఖీణజ% లాగా %ఖీణజ ఎశీ% ప్రొడక్షన్ లేదా ప్రొడక్షన్ లేదా ఫైనాన్స్ చేసి నిర్మాణాన్ని పెంపొందించా లి, తీసిన సినిమాలకు ఉన్న థియేటర్లలో చోటేనా కల్పించాలి. లేదా ప్రభుత్వమే మినీ థియేటర్స్ కట్టుకోడానికి వెసులుబాటు కల్పించాలి. ఓటీటీ, డిజిటల్ స్క్రీనింగ్ ప్రభుత్వమే చేపట్టాలి. తీసిన సినిమాలకు పన్ను మినహాయింపు, సబ్సిడీ కల్పించి, తీసిన సినిమాలను అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్స్‌కు పంపించి, ప్రాంతీయ నిర్మాతలను మొట్టమొదలు ప్రోత్సహించి, ప్రత్యా మ్నాయ తెలంగాణ సినీ పరిశ్రమ స్థాపనకు "తెలంగాణ సినిమా పాలసీ" తేవాలి. ఆ తరువాతే అవార్డులు ప్రకటిస్తే అర్థవంతంగా ఉంటుంది.

అవార్డుల ఎంపిక చెరపలేని మచ్చ

ప్రస్తుతం తెలంగాణ సినిమాల నిర్మాణమే లేదు.. బహుమా నాలు దేనికి? ఒకవేళ ఇవ్వాలనుకున్నా సృజనాత్మక తెలంగాణ సినిమాలకే ఇవ్వాలి. "తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్" అని నామకరణం చేసి, సామాజిక సృహ, ప్రజల్లో చైతన్యం కలిగించే పాటకు గానీ సినిమాకు గానీ ప్రతిష్టాత్మక "గద్దర్ అవార్డు" ప్రకటించి గద్దర్ ఖ్యాతిని నిలబెట్టాలి. ఇన్ని అంశాల నేపథ్యంలో ఈ అవార్డులను రద్దు చేసి, పద్ధతిగా, నిబద్ధతతో కొత్త జ్యూరీని ఎంపిక చేసి అన్ని సినిమాలను పునః పరిశీలించి న్యాయబద్ధంగా ఎంపిక చేస్తే, ప్రభుత్వ సదుద్దేశం నెరవేరుతుంది, లేదంటే ఇది చారిత్రక తప్పిదంలా, చెరపలేని మచ్చలా మిగిలిపోతుంది. ఈ సద్విమర్శను పెద్ద మనసుతో అర్థం చేసుకొని అవలంబిస్తే వెచ్చించే ప్రజాధనానికి, ప్రభుత్వ ఉద్దేశానికి ఒక సార్థకత లభిస్తుంది.

# ఇంజినీరింగ్‌లో డిమాండ్ ఉన్న కోర్సులు ఇవే..

భారతదేశంలో ఇంజినీరింగ్ విద్యకై ప్రతి ఏడాది లక్షల మంది విద్యార్థులు ఐఐటీలను, ఎన్ఐటీ లను, ఇతర రాష్ట్ర స్థాయి, ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలను లక్ష్యంగా పెట్టుకుని ఎంట్రెన్స్ పరీక్షలు రాస్తున్నారు. అయితే ప్రస్తుతం ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న నేపథ్యంలో, ప్రతి విద్యార్థి మౌలికంగా తనకు తానుగా ఎలాంటి ఇంజినీరింగ్ కోర్సును ఎంచు కోవాలి?" ఏ కాలేజీ నాకు సరైనది? అనేది ఆలోచించుకోవాలి.

గద్దర్ అవార్డ్స్ ఎంపిక పారదర్శకమేనా.. పునః సమీక్ష చేయాల్సిందేనా?

ఇంజినీరింగ్ అంటే కేవలం సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ అనే పాత తరహా కోర్సులు మాత్రమే అన్న దశ గడిచిపోయింది. నేటి యుగంలో ఎన్నో కొత్త కోర్సులు తెరపైకి వ చ్చాయి. డిజిటల్ రంగం విస్తరిస్తున్నప్పుడల్లా ఆ రంగానికి అనుగుణంగా కొత్త కొత్త డొమె న్లు తెరపైకి వస్తున్నాయి. కొన్ని ప్రస్తుతానికి, భవిష్యత్తుకు అత్యంత అవసరమైన కోర్సులు..

వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి!

ఏ కోర్సులకు డిమాండ్..

ప్రస్తుతం కంప్యూటర్ సైన్స్ %ఐ% ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) సంబంధించిన కోర్సులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీలు ఏఐ నిపుణులను భారీగా నియమిస్తున్నాయి. ఇక ప్రపంచం అంతా డేటాతో ముడిపడి నడుస్తుండటంతో డేటా సైన్స్, డేటా అనలిటిక్స్ వంటి కోర్సులకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. నేడు ఇంటర్నెట్ ఆధారిత సేవలు పెరగడంతో హ్యాకింగ్ ముప్పు కూడా పెరుగుతోంది. అందుకే సైబర్ సెక్యూరిటీ ఇంజినీర్లకు భారీ డిమాండ్ ఉంది. సైబర్ సెక్యూరిటీ కోర్సులు, సైబర్ సెక్యూరిటీ కోర్సులకు డిమాండ్ ఉంది. ఇక మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్ కోర్సులు నేడు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. అలాగే బయోటెక్నాలజీ, బయో ఇంజినీరింగ్ కోర్సులకు మంచి ఉద్యోగాలను కల్పిస్తున్నాయి. కరోనా తర్వాత హెల్త్ టెక్నాలజీకి గణనీయమైన ప్రాముఖ్యత వచ్చింది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ఉన్న ముప్పుల నేపథ్యంలో ఎన్వి రాన్మెంటల్ ఇంజినీరింగ్ కోర్సు కి భవిష్యత్‌లో ప్రాధాన్యత మరింత పెరుగుతుంది.




అవినీతి ఆరోపణలు ఉన్నా.. ఈ అధికారులను బదిలీ చేయరా?

పరిశీలించాల్సినవి..

విద్యార్థులు ఏ కోర్సు చదవాలన్న నిర్ణ యం తీసుకోవడమే కాదు, కాలేజీ ప్రాంగణం ఎంచుకోవడమూ ముఖ్యమైనదే. అందుకే విద్యార్థులు ర్యాంకింగ్స్ ఆధారంగా టాప్ కాలేజీలను ఎంపిక చేసుకోవాలి. ఈ ర్యాంకింగ్స్‌లో ఫ్యాకల్టీ క్వాలిటీ, పరిశోధన, ప్లేస్‌మెంట్లు, విద్యార్థి నిష్పత్తి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటాయి. ఒక కాలేజీకి ఎంత మంది పీహెచ్‌డీ ప్రొఫెసర్లు ఉన్నారు? వారు పరిశోధనల్లో ఎంతగా పాల్గొంటున్నారు? వారిచే నిర్వహించే సదస్సులు, వర్క్ షాపులు వంటి అంశాలు ఎంత ముఖ్యమైనవో తెలుసు కోవాలి. ఇంజినీరింగ్ అంటే కేవలం పాఠ్య పుస్తకాలు కాదు. పరిశోధన చేయగలగటం కూడా ముఖ్యమే.. అందుకే ఆ కాలేజీలో లాబ్స్ ఉన్నాయా? ప్రాజెక్ట్స్ నిర్వహిం చబడుతున్నాయా? లేదా అనేది పరిశీ లించాలి. అలాగే మంచి కంపెనీలతో కాలేజీకి సంబంధాలు ఉన్నాయా? గత సంవత్సరాలలో ఎంత మంది విద్యార్థులు ప్లేస్ అయ్యారు? వారి ప్యాకేజీలు ఎంత? అనేవి అడగాలి. అలాగే స్టార్టప్‌లు, కంపెనీలతో టై అప్స్ ఉన్నాయా? ఇండస్ట్రీ అవసరాల మేరకు విద్యార్థులు సిద్ధమవ్వాలంటే, విద్యాసంస్థలు ఆ పరిశ్రమలతో అనుసంధానంగా ఉండాలి. గెస్ట్ లెక్చర్స్, ప్రాజెక్ట్ మెంటరింగ్, ఆఫ్ క్యాంపస్ ఇంటర్న్‌షిప్స్ వంటివి ఈ లక్షణాలే.. అలాగే అంతర్జాతీయ విద్యా సంస్థలతో మౌలిక ఒప్పందాలు ఉన్న కాలేజీల్లో చదివిన విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాలలో %మీా%, జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రాంలు చేయడానికి మంచి అవకాశాలు ఉంటాయి.

విద్య హక్కా.. అమ్మకానికి కొనే వస్తువా?

మారుతున్న ప్రపంచంలో..

మంచి కాలేజీలో సీటు అంటే మధ్య తరగతి విద్యార్థులకు ఫీజు గణనీయంగా ప్రభావం చూపిస్తుంది. అందుకే స్కాలర్షిప్‌ల గురించి తెలుసుకోవాలి. ప్రభుత్వ స్కీమ్‌లు, ప్రైవేట్ మెరిట్ స్కాలర్షిప్‌లు వంటివి ఉన్నా యేమో తెలుసుకోవాలి. ఉంటే ఆ అవకాశాలను చురు కుగా ఉపయోగించుకోవాలి. ప్రస్తుతం వేగం గా మారుతున్న ప్రపంచంలో, ఒక విద్యార్థి భవిష్యత్తు కేవలం మార్కుల మీద ఆధారపడదు.. అతను ఎలాంటి కోర్సును ఎంచుకున్నా డు? ఎలాంటి వాతావరణంలో విద్యను అభ్యసించాడు? ఇవన్నీ కలిపి ఒక సమగ్ర మానవ వనరుగా ఎదగ డానికి సహాయపడతాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అంశా లపై చురుగ్గా పరిశీలన చేయాలి. ఒకమారు కోర్సు, కాలేజీ ఎంపికైతే, ఆపై పట్టుదల, శ్రమ, విజ్ఞానం అన్నీ కలిస్తే భవిష్యత్తు నిస్సందేహంగా గుణాత్మకంగా మారుతుంది.

వార్త తెలుగు దినపత్రిక KADILIMCHE VAARTHA Telugu daily
గురువారం- 05 - జున్ - 2025

# నాగయ్య పల్లెలో రెచ్చిపోయిన భూ కబ్జా రాయుళ్లు

## నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు

## భూ కబ్జాదారులను కఠినంగా శిక్షించాలి

## ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్



ఆత్మకూర్ (**కదిలించే వార్త**) **జున్ 04:** మండలంలోని నాగయ్య పల్లి లో కబ్జాల పర్వం జోరుగా సాగుతుంది. రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని కొందరు ఈ దందాకు దిగారు. కబ్జాలు ఆగడం లేదు కఠినంగా వ్యవహరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో కబ్జాలు కొనసాగుతూనే ఉన్నాయి.మండలంలోని నాగయ్య పల్లెలో కొంతమంది భూకబ్జాదారులుగా అవుతారమెత్తి రెచ్చిపోయారు.ఏకంగా ఎస్సీల స్మశాన వాటికనే కబ్జా చేశారు.సర్వే నెంబర్ 931లో దాదాపు రెండు ఎకరాల భూమిలో ఆది నుంచి గ్రామంలోని మాదిగ కులస్తులు స్మశాన వాటికగా ఏర్పాటు చేసుకొని సమాధులు నిర్మించారు.ఈ భూమిపై కన్నేసిన గ్రామానికి చెందిన పోగుల మహేందర్ రెడ్డి,పోగుల బ్రహ్మయ్య,పోగుల కైలాసం,పోగుల సురేందర్ అను వ్యక్తులు మంగళవారం గుర్తుతెలియని రెండు జెసిబిలను తీసుకువచ్చి సమాధులను తొలగించి స్మశానవాటికలోకి అక్రమంగా ప్రవేశించి భూమిని చదును చేశారు.దీనిపై పోలీసు అధికారులకు,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాతో సుమారు రెండు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ స్తంభించింది.ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకాలను శాంతింపజేసి కబ్జాదాలపై చర్య తీసుకుంటామని హామీ ఇచ్చి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత ప్రజాసంఘాల నాయకులు బాగాజీ రజనీకాంత్,జినుక అశోక్,మాదాసి ప్రభాకర్, మాదాసి ఎర్ర సూరయ్య,మాదాసి కృష్ణ, మాదాసి సాంబయ్య,మాదాసి సుధాకర్,సంగి యాకయ్య,గిన్నారపు భాస్కర్, మాదాసిరాజు,మాదాసి మల్లయ్య,మాదాసి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వద్దు

## ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు/ (**కదిలించే వార్త**) **జున్ 04:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు బుధవారం ఆత్మకూరు మండల కేంద్రం, పెంచికలపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ....లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ప్రభుత్వ నిబంధన మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందని, ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగు తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన



లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామపంచాయతీ పరిధిలో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని మంజూరు చేయాలని కోరుతూ ఏ ఎన్ ఎం సాజీనా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వినతి పత్రాన్ని అందజేశారు.

# వెన్నుపోటు దినం కార్యక్రామానికి

## వందలాది బైక్ ల్లో వేలాదిమంది కదిలిపోయిన వైసీపీ నాయకులు కార్యకర్తలు



పామిడి (**కదిలించే వార్త**) **జున్ 04:** చంద్రబాబు నాయుడు వెన్నుపోటు దినం కార్యక్రమం సందర్భంగా గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పిలుపుమేరకు పామిడి మండలం నుంచి వందలాది బైకుల్లో జిల్లా వైయస్సార్ పార్టీ కార్యదర్శి పెమ్మక. చెన్నకేశవరెడ్డి కన్వీనర్ఈశ్వర్ రెడ్డి రూరల్ కన్వీనర్ రామక్రిష్ణానాయక్ ఆధ్వర్యంలో వేలాదిమంది వైసిపి నాయకులు కార్యకర్తలు శ్రేణులు నియోజకవర్గ కేంద్రమైన గుంతకల్ పట్టణమునకు కదలి వెళ్లారు. ఈ సందర్భంగా పెమ్మక. చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఏడాది కాలమైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదని రాష్ట్ర ప్రజలను హామీలతో వెన్నుపోటు పొడిచారని,మోసపూరితమైన హామీలు వాగ్దానాలు ధఘాచేసి ప్రజలకు మోసం చేశాడన్నారు. అందుచేతనే ప్రజలకు కనువిప్పు కలిగించడానికి వైసిపి వ్యవస్థాపక అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు ప్రతిష్టాత్మకంగా



తీసుకొని వెన్నుపోటు దినంకు నిరసనగా బైకు ర్యాలీ కార్యక్రమాన్ని దిగ్విజయంగా జయప్రదం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి ఈశ్వర్ రెడ్డి రూరల్ కన్వీనర్ రామక్రిష్ణానాయక్ పార్వతీశ్వర్ రెడ్డి రామచంద్రారెడ్డి భాస్కర్ రెడ్డి రంగం వెంకటేష్ రంగనాయకులు నాగేష్ యాదవ్ శివ సళ్ళు రమణారెడ్డి సుధాకర్ రజాక్ మరియు మండల వ్యాప్తంగా ఉన్న ఎంపీటీసీలు సర్పంచులు బూత్ కన్వీనర్లు మాజీ డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాలలో ఏ.సి.యం పిచికారి

## సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య.



తొండూరు (**కదిలించే వార్త**) **జున్ 04:** మలేరియా నివారణ మాసోత్సవాలను పురస్కరించుకొని, జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ ఆదేశాల మేరకు పులివెందుల సబ్ యూనిట్ పరిధిలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల నివారణ చర్యల్లో భాగంగా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో తొండూరు లోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల బాలికల వసతి గృహం లో ఏ.సి.యం పిచికారీ కార్యక్రమం నిర్వహించడమైనది.ఈ కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. హాస్టల్ పరిసరాల్లో దోమలను అరికట్టడానికి, విద్యార్థినులు ఆరోగ్యంగా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పిచికారీ చేపట్టారు.సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ, “విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రతి ప్రభుత్వ వసతి గృహంలో పిచికారీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నివారణకు ఇది ఒక ముఖ్యమైన చర్య,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సతీష్, హాస్టల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఉషా రాణి, ఆరోగ్య కార్యకర్త సుజాత మరియు ఆశా కార్యకర్త కుమారి పాల్గొన్నారు.

# యోగ సాధన ఆరోగ్యకరం



పులివెందుల (**కదిలించే వార్త**) **జున్ 04:** ప్రతి మనిషి మునుగడకు యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చునని యోగ గురుజి వెంకట్రామిరెడ్డి సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమం లో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మనిషి మనుగడకు యోగా అవసరం అని తెలియజేసి పలు యోగా ఆసనాలు వేయించడమైనది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఇచ్చిన మాటకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు

## కూటమి ప్రభుత్వం పై ప్రజా వ్యతిరేకత పా మొదలు.

## “వెన్నుపోటు దినం” నిరసన ర్యాలీకి భారీగా తరలి వచ్చిన వైఎస్ఆర్సిపి శ్రేణులు.

## పసుపు ఆలోచనలతో కాకుండా మంచి బుద్ధితో ప్రజాపాలన చేయండి

## వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి సాకే శైలజనాథ్





నార్పల (**కదిలించే వార్త**) **జున్ 04:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన హెచ్చరించడానికి “ వెన్నుపోటు దినం” కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వైఎస్ఆర్సిపి సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి సాకే శైలజానాథ్ అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన అపద్ధపు హామీల మోసాలపై వైయస్సార్సీపి సింగనమల సమన్వయకర్త మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో “వెన్నుపోటు దినం” నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్సార్సీపీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. నార్పల మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో ఉన్న దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వైస్సార్సీపీ శ్రేణులతో కలసి తాసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.

### మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ...

చంద్రబాబు నాయుడు అధికారం కోసం అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను వెన్నుపోటు పొడిచారన్నారు. మహానాడులో శాసనాల పేరుతో మరోసారి పదిని మోసం చేయడానికి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీల అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు. లోకేష్ మాత్రం మంత్రాగాళ్ల బుక్ పెట్టుకొని రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అలాంటి వాటికి వైఎస్ఆర్సిపి భయపడదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రజా పాలన చేయాలని సూచించారు. మొట్టమొదటిసారిగా ఏడాది లోపలే ఇంత ఘోరమైన ప్రజా వ్యతిరేక పాలన కూటమి ప్రభుత్వంపై రావడం మీ పాలనకు నిదర్శనం అన్నారు. ఇలానే ఇచ్చిన హామీలు ప్రజలకు ఇవ్వకుండా రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తే రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మరింత ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పసుపు ఆలోచనలతో కాకుండా మంచి బుద్ధితో ప్రజాపాలన కొనసాగించాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలన ప్రజలు కోరుకోవట్లేదని మరోసారి జగన్మోహన్ రెడ్డి పాలన ప్రజల కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలి

## వెన్నుపోటు దినం పోరులో కదం

## తొక్కిన వైకాపా శ్రేణులు









పులివెందుల (**కదిలించే వార్త**) **జున్ 04:** కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి తక్షణమే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆర్డిఓ ద్వారా ప్రభుత్వానికి వినతి చేశారు. వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందులలో ప్రభుత్వ వ్యతిరేకతను నినదిస్తూ చేపట్టిన వెన్నుపోటు జనం కార్యక్రమానికి వైకాపా శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరాగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రధాన కూడల ద్వారా జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మరియు ఇతర వైకాపా నాయకులు శ్రేణుల ఆధ్వర్యంలో ర్యాలీగా తరలి వెళ్లి ఆర్డీవో వారికి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను మానుకొని ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ సంవత్సరం కిందట ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లోకేష్ ,సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని అబద్ధపు హామీలు ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచి మోసం చేశారు చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లో స్త్రీలకు ఉచిత బస్సు, అమ్మ ఒడి ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15000, ప్రతి మహిళలకు నెలకు 18000, సంవత్సరానికి మూడు సిలిండర్ల ఉచిత గ్యాస్ అని చెప్పి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, రాష్ట్రంలో రెడ్ బుక్ అరాచక పాలన నడుస్తోందని, మహానాడుకు అధిక సంఖ్యలో బలవంతంగా ప్రజలను తరలించిన నాయకులు అసలు ప్రజలకు ఏం చేశారో తెలియజేయాలని, పులివెందుల ప్రాంతానికి చిరకాల వాంఛ అయిన మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేసుకొని అందుబాటులోకి తేగా చిన్న చిన్న కారణాలతో మెడికల్ కాలేజీని ప్రజలకు దూరం చేశారని, ఈ ప్రాంత రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఓల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తికాగా వాటిని అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గమని, ఈ ప్రాంత రైతాంగానికి పంట నష్టం జరిగితే గొప్ప మనసుతో జగన్మోహన్ రెడ్డి సొంత నిధులతో ఆదుకుంటే వాటిని కూడా అపహస్యం చేస్తున్నారని, ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి ఆ పథకం అవసరానికి అర్థం లేకుండా చేస్తున్నారని, మొబైల్ వాహనాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీని ఆపి వృద్ధులు మరియు వికలాంగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం తమ విధానాలను మార్చుకొని ప్రజా సంక్షేమం కోరి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాల్సిన అవసరాన్ని మరోసారి ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప వేముల వైకాపా మండల నాయకులు సాంబశివారెడ్డి పులివెందుల కౌన్సిలర్లు మరియు ఇతర వైకాపా నాయకులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జడ్పీ గదులకు బాడుగలు చెల్లించక పోతే సీజ్ చేస్తాం

## జడ్పీ డిప్యూటీ సిఇఓ మైథిలీ



వేంపల్లె (**కదిలించే వార్త**) **జున్ 04:** జడ్పీ వాణిజ్య గదులకు చెందిన వ్యాపారులు బాడుగలు చెల్లించక పోతే అలాంటి గదులను సీజ్ చేసి వేలం పాట నిర్వహిస్తామని డిప్యూటీ సిఇఓ మైథిలీ పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న జడ్పీకి చెందిన వాణిజ్య గదులను జడ్పీ అధికారులతో కలిసి డిప్యూటీ సిఇఓ మైథిలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో 40 జడ్పీ గదులు ఉన్నట్లు చెప్పారు. 40 గదుల్లో 5 గదులు ఖాళీలు ఉన్నట్లు చెప్పారు. రూం నెంబర్లు 7,28 వాణిజ్య గదులకు చెందిన యాజమానుల నుండి 5.16 లక్షల బకాయిలు రావాల్సి ఉందని చెప్పారు. 35 గదుల నుండి రూ 20 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉందని తెలిపారు. బాడుగలు సరిగా జడ్పీకి చెల్లించక పోవడంతో నోటిసు లు కూడ ఇవ్వడం జరిగిందని చెప్పారు. నోటీసులకు స్పందన లేక పోవడంతో స్వయంగా వచ్చి బకాయిలు చెల్లించాలని కోరినట్లు చెప్పారు. బకాయిలను ఆన్ లైన్ లో దుకాణాదారులకు చెల్లించాలని ఆదేశించడం జరిగిందని చెప్పారు. సకాలంలో బాడుగలు సరిగా చెల్లించని గదులకు తాళాలు వేస్తామని చెప్పారు. బకాయిలు చెల్లించేందుకు దుకాణాదారులు సమయం కోరడం జరిగిందని చెప్పారు. ఒక దుకాణంకు చెందిన బాడుగ రెండు సంవత్సరాల నుండి రాలేదని అ దుకాణా యజమానికి కూడ బాడుగ చెల్లించక పోతే తాళం వేస్తామని హెచ్చరించడం జరిగిందని చెప్పారు. వాణిజ్య గదులు వర్షానికి ఉరుస్తున్నాయాని కాబట్టి మరమ్మతులు చేయాలని కోరారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈమె వెంట ఎఓ గంగిరెడ్డి, సినియర్ అసిస్టెంట్ రఘునాథ్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, జడ్పీ అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

## తాహసిల్దారు హరినాథ్ రెడ్డి




వేంపల్లె (**కదిలించే వార్త**) **జున్ 04:** రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని ఆయా గ్రామాల్లో ఉన్న డీలర్లు సక్రమంగా కార్డుదారులకు పంపిణీ చేయాలని తహసిల్దార్ హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం వేంపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని చింతలమడుగుపల్లె గ్రామంలో ఉన్న రేషన్ షాపును తహశీల్దార్ హరినాథ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అలాగే వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు. ప్రతి నెల కార్డుదారులకు బియ్యాన్ని తప్పకుండా పంపిణీ చేపట్టాలని కోరారు. వృద్ధులు, వికలాంగులు బియ్యం కోసం రేషన్ షాప్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి డీలర్ పూర్తిగా రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు పంపిణీ చేయాలన్నారు. బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద కార్డుదారులు వేచి ఉండాల్సిన అవసరం కూడా లేదు అన్నారు. పంపిణీ చేస్తారని చెప్పారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా డీలర్లు షాపుల వద్ద బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి కూలీలు పనులకు వెళ్లి వచ్చిన తర్వాత కూడా రేషన్ షాపుల వద్దకు వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకోవచ్చు అన్నారు. తూకాలలో కూడా డీలర్లు మోసం చేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, చింతలమడుగుపల్లె డీలర్ నాగిరెడ్డి, విఆర్ఓ బషీర్ బాబా పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి

## మళ్లీ టీడీపీ ప్రభుత్వమే అధికారంలోకి

## మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కౌన్సిలర్




పులివెందుల(**కదిలించే వార్త**) **జున్ 04:** ప్రజలు నమ్మిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కూటమి ప్రభుత్వానికి అధికారం పట్టం కట్టిన రోజు జూన్ 4 ను పండుగ వాతావరణంలో టిడిపి శ్రేణులు జరుపుకుంటున్నాయని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి, టిడిపి కౌన్సిలర్ షాహిదా లు అన్నారు. బుధవారం పట్టణంలోని జూనియర్ కాలేజీ నాలుగు రోడ్ల సర్కిల్లో బాణాసంచాల పేలుస్తూ సైకోపాలనుకు అంతం పలికిన రోజు అని, ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టిన రోజు అని కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఏవైతే హామీలు ఇచ్చారో హామీలన్నిటిని కూటమి ప్రభుత్వం నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. చెప్పిన మాట ప్రకారం పెన్షన్లు పెంచారన్నారు. ఆగస్టు 15న ఉచిత బస్సు సౌకర్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. 2029లో జరిగే ఎన్నికల్లో మళ్ళీ టిడిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. వైకాపా ప్రభుత్వంలో నా సురకంమద్యం ఏరులై పారిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు కంపెనీలకు ఇచ్చి మంచి మద్యాన్ని తక్కువ ధరలకే అందించడం జరుగుతుందన్నారు. ఇక జీవితంలో జగన్ మోహన్ రెడ్డిని నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు.ఈ కార్యక్రమంలో తూగుట్ల సిద్ధారెడ్డి, సిద్దయ్య,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలే బుద్ధి చెబుతారు...

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి....

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి..




పులివెందుల (**కదిలించే వార్త**) **జున్ 04:** వైఎస్ఆర్సిపి పార్టీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా పులివెందులలో వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం గడుపుతుందని , గత ప్రభుత్వంలో ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉండేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్థిక పరిస్థితి దుర్భరంగా ఉందని గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎందుకు కూటమి ప్రభుత్వం పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మేలు చేసే విధంగా వ్యవహరించాలి తప్ప కక్ష సాధింపుగా వ్యవహరించకూడదని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి నాయకుల పైన కార్యకర్తల పైన తప్పుడు కేసులు భరాయించి ఇబ్బందులు పెట్టడం ప్రజలు గమనిస్తున్నారని, ఇటువంటి చర్యలపై మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో చుట్టుపక్కల గ్రామాల నుంచి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారం పేరుతో ఊరేగిన
# ఉన్మాదాన్ని ప్రజలు తరిమికొట్టిన రోజు

**సైకో పాలనకు అంతం పలికి నా సందర్భంగా కేక్ కట్ చేసిన మా రెడ్డి లతా రెడ్డి**



పులివెందుల (**కదిలించే వార్త) జున్ 04:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో జూన్ 4 చరిత్ర సృష్టించిన రోజని, ప్రజా విప్లవానికి నియంత పాలకులు కొట్టుకుపోయిన రోజు అని, ఉద్యమంలా ఓట్లేసి తిరిగి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన రోజు అని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సతీమణి మా రెడ్డి లతా రెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా లు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం టిడిపి కార్యాలయంలో చరిత్ర సృష్టించిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉగ్రవాదంతో గాయపడ్డ రాష్ట్రాన్ని కూటమి చేతిలో పెట్టి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు నాంది పలికిన రోజు జూన్ 4 అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుది అన్నారు. పసుపు సైనికుల పోరాటాలు, జనసైనికుల ఉద్యమాలు, కమలనాథుల మద్దతుతో రాష్ట్రం గెలిచిన రోజు ఈరోజు అన్నారు.ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నాం అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టిసంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర దశ దిశను మార్చేందుకు ఇచ్చిన ఏకపక్ష తీర్పుకు ఏడాది పూర్తయిన సందర్భంగా నాటి విజయాన్ని గుర్తుచేసుకుంటూ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వచ్చే 4 ఏళ్లలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంచేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తూగుట్ల సిద్ధారెడ్డి, నల్లగారి భాస్కర్ రెడ్డి, సిద్దయ్య, పెంచలయ్య, గంగాధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్సీసీ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి




కూడేరు (**కదిలించే వార్త) జున్ 04:** ఎన్ సీసి శిక్షణతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని.. ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు కమాండర్ కల్నల్ ఎల్ డి రాడ్రిక్స్ సూచించారు. కూడేరు మండలం పరిధిలోని బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న ఎన్సిసి నగర్ లో సిఏటిసి - 2 శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా క్యాంపు కమాండర్ మాట్లాడారు. శిక్షణ పది రోజులపాటు కొనసాగుతుందన్నారు .ఇక్కడ నేర్పే క్రమశిక్షణ ,నాయకత్వ లక్షణాలు, సెల్ఫ్ డిఫెన్స్, సత్ప్రవర్తన, ఇతర అంశాలను శ్రద్ధగా ఆలకించాలని సూచించారు. ఈ శిక్షణ మీ బంగారు భవిష్యత్తుకు బోధ పడుతుందన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ శారద, ఫస్ట్ ఆఫీసర్ సంగీత, శశికళ సీనియర్ జేసివో ఇంద్ర బహుదూర్ తాప , క్యాంప్ సూపర్డెంట్ తోట నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటస్వామి పుట్టినరోజు వేడుకలు



కడప (**కదిలించే వార్త) జున్ 04:** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ శివాజీ ఫణింద్ర, ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ తోట రవికుమార్ ల ఆదేశాల మేరకు ప్రముఖ అంబేద్కర్ వాది,ప్రజా నాయకుడు, మానవతావాది, దళిత పోరాటాలలో ముందుండే వ్యక్తి సమతా సైనిక్ దళ్ కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం వెంకటస్వామి కి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, కడప జిల్లా తరపున 71వ జన్మదిన వేడుకలు కడప జిల్లా అధ్యక్షులు ఎట్టి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు డాక్టర్ వెంకటస్వామి జరుపుకోవాలని కోరారు. అలాగే ఆర్పిఐ పార్టీని కడప జిల్లాలో బలోపేతం చేయుటకు తను నిరంతరము కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మందపల్లి రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు గంగనపల్లి నరసింహులు, జిల్లా లీగల్ కమిటీ అధ్యక్షులు ఎం రక్త కిషోర్, జిల్లా జనరల్ సెక్రెటరీ దేవరపల్లి సునీల్ కుమార్, రిపబ్లికేం పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో వెన్నుపోటుతో నిరసన



కడప (**కదిలించే వార్త) జున్ 04:** భారీ నిరసన ర్యాలీలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం ఎస్బి అంజాద్ భాష, కడప నగర మేయర్ కే సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం ర్యాలీలు నిర్వహించాం.వైఎస్ఆర్ కడప జిల్లా వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు,వైసీపీ కార్యకర్తలు పాల్గొని తమ నిరసన తెలియచేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,, చేసిన మోసాలను తెలుపుతూ నేడు కడప నగరంలోని ఆర్డిఓ కార్యాలయంలో ఏవో గారికి మెమోరాండం ఇచ్చాం జగన్ కన్నా మంచి పరిపాలన చేస్తామని నమ్మించి మోసం చేసిన చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమం చేపట్టాం రామారావుకి వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు అదే వెన్నుపోటును నేడు ప్రజలకు పొడిచారు. కడప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు నిరసన నిరసన ర్యాలీ జరిగింది.హామీలు అమలు చేయటానికి నాది బాధ్యత అని చెప్పి చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు ప్రజలకు బాండ్ పేపర్లు ఇచ్చారు..ఆ బాండ్ పేపర్లు ఏమి చేయాలి ఎక్కడ పెట్టుకోవాలి అని ప్రజలు నిలదీస్తున్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రజలు ప్రశ్నస్తున్నారు చంద్రబాబు చేసిన మోసం అర్థమయ్యి జగన్ ను ఎందుకు ఓడించామని




బాధపడుతున్నారు మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా జగన్ ను మళ్లీ ఎప్పుడు గెలిపించుకుందామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇంటిదగ్గరకు వచ్చి రేషన్ అందించే వాహనాలను తీసివేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు..సంక్షేమ పథకాలు అభివృద్ధి రెండూ లేవు సంవత్సర కాలంగా రెడ్ బుక్ రాజ్యాంగం తప్ప రాష్ట్రంలో ఏమి జరగలేదు ఐఏఎస్, ఐపీఎస్ లు అనే తేడా లేకుండా అందరిపై కక్ష సాధింపూ చర్యలకు దిగుతున్నారు చేసిన మోసాలపై మెమోరాండం ఇద్దామని వస్తె ఎమ్మార్వో సెలవు పెట్టి వెళ్ళిపోయాడు రాబోయే కాలంలో వచ్చేది వైసీపీ ప్రభుత్వమే..తప్పు చేసిన ఏ అధికారిని నాయకుడిని వదిలేది లేదు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు వెల్లల రామకృష్ణారెడ్డి ఐస్ క్రీమ్ రవి రాష్ట్రస్థాయి నాయకులు, కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు మండల అధ్యక్షులు జిల్లా నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు వారి కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు రైతులు, విద్యార్థులు మహిళ నాయకురాలు కార్యకర్తలు కడప నియోజకవర్గం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రంలో జన రసంజకమైన
# సుపరిపాలన ప్రారంభమై ఏడాది
### జనసేన నాయకులు జీవీ. రమణ



కడప (**కదిలించే వార్త) జున్ 04:** రాష్ట్రంలో జనరసంజకమైన సుపరిపాలన ప్రారంభమై ఏడాది అయిన కారణంగా కడపలో జన సైనికులు సంబరాలు బుధవారం నిర్వహించుకున్నారు. ఈ మేరకు జనసైనికులు రంగవల్లులను తీర్చి సంక్రాంతి, దీపావళి పండుగల వచ్చాయన్న వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు జీవీ రమణ మాట్లాడుతూ సరిగ్గా ఏడాది కిందట రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. పేద వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా పాలన ప్రారంభమైందన్నారు. తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపుమేరకు పండుగ వాతావరణంలో అన్నిచోట్ల ఈ వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలందరూమెచ్చేలా సుపరిపాలన అందించడంలో కూటమి ప్రభుత్వం సఫలమైందని తెలిపారు. మన రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేయడం జరుగుతోందని వివరించారు. భావి పౌరుల భవిష్యత్తు బాగుండాలంటే, దేశం అభివృద్ధి పథంలో పయనించాలంటే ప్రతి ఒక్కరూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను దీవించాలని రాష్ట్ర ప్రజానీకాన్ని కోరురుకుంటున్నామన్నారు.ఈకార్యక్రమంలో దేవుని కడప రెండవ డివిజన్ ఇంచార్జ్ ఆకుల గోపి, ప్రొద్దుటూరు జనసేన నాయకులు మాదాసు మురళి, గజ్జల సాయి, సాయి స్వరూప్, అబ్బన్న, రాజగోపాల్, తాజ్ షరీఫ్, తోట నాగరాజు, నరసింహ, కమలాపురం పిఏసి వేణుగోపాల్ రెడ్డి, రామ్ సిద్దు, రాము పలువరు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో.. సంక్షేమానికి సమాధి

**సత్యవేడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త నూక తోటి రాజేష్**

**వరదయ్యపాలెం లో విజయవంతమైన వెన్నుపోటు దినం**

**భారీగా తరలివచ్చి మద్దతు పలికిన వైఎస్ఆర్సిపి శ్రేణులు ప్రజలు**






వరదయ్యపాలెం (**కదిలించే వార్త) జున్ 04:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమానికి సమాధి కట్టిందని, అధికారం చేపట్టి ఏడాది పూర్తయినప్పటికీ ఒక్క పథకాన్ని కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తూ.. ప్రజలను నమ్మించి వెన్నుపోటు పొడిచిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికే దక్కుతుందని సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ ఆరోపించారు. వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు.. నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ ఆధ్వర్యంలో సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన వెన్నుపోటు కార్యక్రమం విజయవంతమైంది. వైయస్సార్సీపి శ్రేణులు, ప్రజలు, ప్రజాప్రతినిదులు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన కార్యక్రమం కు మద్దతు పలికారు. ఉదయం 10:30 గంటలకు వరదయ్యపాలెం బస్టాండ్ ఆవరణలోని వైయస్సార్ విగ్రహం కు నూకతోటి రాజేష్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుండి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరిన పార్టీ శ్రేణులు ప్రజలు మండల తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ కూటమి ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు.అనంతరం కూటమి మోసాలను వివరిస్తూ వినతి పత్రాన్ని కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున కు అందజేశారు. ఈ సందర్భంగా నూక తోట రాజేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల జాడ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం హామీ ఇంకా రోడ్ ఎక్కలేదని, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు హామీ ఒక్క నెలకే పరిమితమై మంటల్లో కలిసిపోయిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు చెల్లించిన దాఖలాలు లేవన్నారు. తద్వారా పేదవారు ఉన్నత విద్య చదువుకోవాలన్న ఆశను అడియాశలుచేసేలా కూటమి ప్రభుత్వ పాలన సాగుతుందని ఆయన మండిపడ్డారు. ఖరీఫ్ సీజన్ ముంచుకొస్తున్నా రైతులకు విత్తనాలు మందులు దొరకని పరిస్థితి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు .నిరుద్యోగ భృతి హామీని పూర్తిగా మర్చిపోయారని తెలిపారు. ఇదే సమయంలో గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ క్యాలెండర్ ను సక్రమంగా అమలు చేసేవారిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని వివరించారు .వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనుకున్న మాదిరిగా పార్టీలకు అతీతంగా పథకాలు అమలు చేయడంతో పాటు నేరుగా వారి ఖాతాల్లోకే నగదు జమ చేసిన విషయాన్ని ప్రజలు మరొచిపోలేకపోతున్నారని వివరించారు. అంతటి మంచి చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని చంద్రబాబు మోసపూరిత మాటలు హామీలు ప్రజలను పక్కదారి పట్టించాయని ఆయన ఆరోపించారు. ఇకనైనా చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలు కోసం కృషి చేయాలని హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా కార్మిక విభాగం మాజీ కన్వీనర్ బీరేంద్ర వర్మ, సీనియర్ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్లు నాయుడు దయాకర్ రెడ్డి (వరదయ్యపాలెం) మణినాయుడు (బి.ఎన్. కండ్రిగ),సుశీల్ కుమార్ రెడ్డి (సత్యవేడు) చలపతి రాజు (పిచ్చాటూరు )అపరంజి రాజు (నాగలాపురం )సొరకాయలు (నారాయణవనం ) గవర్నకృష్ణయ్య (కేవీబీపురం), ఉమ్మడి చిత్తూరు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వేలూరు రాకేష్, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి చిన్న, రాష్ట్ర చేనేత విభాగం కార్యవర్గ సభ్యులు బొప్పన తిలక్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినంకి ధీటుగా.. టీడీపీ నేతల స్వర్ణయుగానికి ఏడాది

**అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో నేతల సంబరాలు**

**ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనలతో పెద్ద ఎత్తున పాల్గొన్న నాయకులు**

**వైసీపీ దుష్టపాలనకు చరమగీతం పాడిన రోజు ఇది.. టీడీపీ నాయకులు**





అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త) జున్ 04:** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు చేపట్టిన వెన్నుపోటు దినంకి ధీటుగా..టీడీపీ నాయకులు స్వర్ణయుగానికి ఏడాది పూర్తి పేరుతో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జై చంద్రబాబు, జై లోకేష్, జై దగ్గుపాటి అంటూ నినాదాలు చేశారు. అలాగే కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ దుష్టపాలనకు చరమగీతం పాడిన రోజు ఇది అని.. ప్రజలకు ఒక రాక్షసుడి నుంచి విముక్తి కల్పించిన రోజు ఇది అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎంతో నమ్మకంతో 164స్థానాలతో విజయాన్ని అందించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వలనే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ ఏడాది కాలంలో ఎన్నో హామీలు నెరవేర్చిందన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటే చూసి ఓర్వలేక జగన్ రెడ్డి వెన్నుపోటు దినం అంటూ నాటకాలకు తెరలేపారన్నారు. ఇలాంటి వాటిని ప్రజలు నమ్మబోరని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రమణ్యం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి యువ నాయకుడు బోయపాటి అశోక్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, పలు కార్పొరేషన్లు డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దీన్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, మాజీ కార్పొరేటర్లు రాజారావు, రంగాచారి, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, మహిళా నాయకురాలు చరిత, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, చంద్రమౌళి, హేమంత్ గౌడ్, సుభాస్ చంద్రబోస్, సరిపూటి శ్రీకాంత్, దాడి మల్లికార్జున, ఓంకార్ రెడ్డి, ఈడిగ నాగభూషణం, నారాయణస్వామి యాదవ్, పవన్ కుమార్, డాక్టర్ హరి, గన్నె రఘు, తాటి మధు, బోయపాటి బాలప్ప, కరుణాకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 3వరోజు యోగేంద్ర కార్యక్రమం



కడప (**కదిలించే వార్త) జున్ 04:** కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా 3 వ రోజు విద్యార్థులతో అధ్యాపకుడు యోగా టీచర్ పద్మావతి సూర్య నమస్కారాలు వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.జానేశ్వరి యోగ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని విద్యార్థులను చైతన్యం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు హబీబుల్లా ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ రాజారావు,అధ్యాపకులు సుధాకర్ రెడ్డి,శ్రీరాములరెడ్డి ,సుజాత,పద్మావతి,రోజమ్మ,చంద్రమౌళి,రామసుబ్బయ్య, కెమిస్ట్రీ లెక్చరర్ విద్యావతి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## బక్రీదు పండుగ రోజున యోగ డే ర్యాలీలు తగదు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్**



కడప (**కదిలించే వార్త) జున్ 04:** దేశవ్యాప్తంగా ఈనెల ఏడవ తేదీన మహమ్మదీయులు అత్యంత పవిత్రంగా నిర్వహించే బక్రీద్ పండుగనాడు రాష్ట్ర ప్రభుత్వం యోగా డే అవగాహన ర్యాలీలను నిర్వహించడం తగదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్మధులి ఖాన్ మీడియాకు బుధవారం జారీ చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే యోగ డే ర్యాలీల నిర్వహణ తేదీని మార్పు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా బక్రీద్ పండుగ నాడు సెలవుదినంగా ప్రకటించడం వల్ల ఈ ర్యాలీల నిర్వహణ కూడా అధికారులకు సాధ్యం కాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనాలోచితంగా, దూరదృష్టి లేకుండా పండుగ రోజున యోగ డే అవగాహన ర్యాలీలను నిర్వహించడం సమంజసం కాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం లో భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ కూడా మైనార్టీలకు వ్యతిరేకంగా పాలన చేస్తున్న విధంగా కనపడుతోందని ఆరోపించారు.

## యశోద ఆసుపత్రిలో శ్వాసకోశ
# వ్యాధులకు ఆధునిక చికిత్స

**పల్మనాలజిస్ట్ ఎక్మో లంగ్ ట్రాన్స్ ప్లాంటేషన్ స్పెషలిస్ట్ డాక్టర్ విశ్వేశ్వరన్ బాల సుబ్రమణియన్**




కడప (**కదిలించే వార్త) జున్ 04:** దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన యశోద ఆసుపత్రిలో శ్వాసకోశ వ్యాధులకు ఆధునిక చికిత్స కలదని సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ ఎక్మో అండ్ లంగ్ ట్రాన్స్ ప్లాంటేషన్ స్పెషలిస్ట్ డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణియన్ తెలిపారు. బుధవారం స్థానిక యశోద ఆసుపత్రి మెడికల్ సెంటర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యశోద ఆసుపత్రిలో శ్వాసకోశ వ్యాధులకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో కలవన్నారు. కడప నగరానికి చెందిన 60 ఏళ్ల బాషా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు అని తెలిపారు. ఆయన కు ఏ ఆసుపత్రిలో చూపించిన వ్యాధి నయం కాలేదన్నారు. ఈ నేపథ్యంలో ఆయన హైదరాబాదులోని సోమాజిగూడ యశోద ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. ఆయనకు సిటీ స్కాన్ తో పాటు పల్మనరీ ఫంక్షన్, బ్రాంకో స్కోపి పరీక్షలను నిర్వహించి ఇంటెన్షనల్ లంగ్ డిసీజ్ తీవ్రత ఏ స్థాయిలో ఉందో నిర్ధారించడం జరిగిందన్నారు. వ్యాధి నిర్ధారణ తర్వాత అందుకు తగిన చికిత్సను అందించిన తర్వాత పేషెంట్ క్రమేన కోలుకున్నారని పేర్కొన్నారు. పొగ త్రాగడం వలన ఎలాగైతే దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి సమస్య వస్తుందో ఆ విధంగానే ఊపిరితిత్తుల్లో ఉండే ప్యారిన్ జైటీస్ దెబ్బ తింటుందన్నారు. ఫలితంగా ఊపిరితిత్తుల పనితీరు క్రమేనా తగ్గిపోయి సమస్యగా మారుతుంది అన్నారు. దీని ఫలితంగా నడిచేటప్పుడు ఆయాసం, కూర్చున్నప్పుడు పొడి దగ్గు శ్వాస తీసుకోలేకపోవడం తదితర సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. పొగ త్రాగటం, వాతావరణ కాలుష్యం, కీళ్లవాతం, టీబీ, తదితర కారణాలవల్ల ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. తమ ఆసుపత్రిలో శ్వాసకోశ వ్యాధులకు సంబంధించి లంగ్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఎక్మో, ఈ సి ఎం ఓ ఎక్మో, బ్రాంకోస్కోపీ, తొరకోస్కోపీ, ఈబస్ తదితర వ్యాధులకు ఆధునిక చికిత్స కలదని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పేషంట్ బాషా మాట్లాడుతూ ఊపిరితిత్తుల సమస్యలతో తాను తీవ్ర అనారోగ్యానికి గురి అయ్యానని అన్నారు. యశోద ఆసుపత్రిలో చికిత్స పొందిన తర్వాత అందరిలా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ ఆసుపత్రి టీం లీడర్ శ్రీనివాసరెడ్డి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పవన్ కుమార్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నావద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి..

**నేను బహిరంగ చర్చకు సిద్ధం..**

**నీ వద్ద ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు రా..**

**పిలుపునిచ్చిన ఎంపిపి ఆది యాదవ్..**



అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త) జున్ 04:** మాభూమి విషయంలో నా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి. నీ వద్ద ఆధారాలు ఉంటే, నీ వద్ద నీతి, నిజాయితీ ఉంటే మరీ మాట మార్చకుండా బహిరంగ చర్చకు రా అంటూ ముదుగుబ్బ ఎంపీపీ ఆది యాదవ్ సవాల్ విసిరారు. ఈ సందర్భంగా బుధవారం పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడిన మాటలపై ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం నివు మాట్లాడిన మాటలకు కట్టుబండి ఉంటే, దీనిపై బహిరంగ చర్చాకు రావాలనీ, నీవు అడిగిన అన్ని ప్రశ్నలకు నా వద్ద ఆధారాలతో పాటు అన్ని సమాధానాలు ఉన్నాయన్నారు. నీవు స్థాయి గురించి మాట్లాడి నీ స్థాయి దిగజార్చుకున్నావన్నావనీ, 2016 లో నివు మంత్రిగా ఉన్నప్పుడు నాతో వ్యాపార లావాదేవీలు జరిపినప్పుడు నాస్థాయి నీకు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. మీ భూముల వరకూ అన్నీ కరెక్ట్ అంటావు. మా భూముల వరకూ వస్తే అన్నీ ఫేక్ అంటావు ఇది ఎంతవరకూ కరెక్ట్ చెప్పాలన్నారు. దీనిపై నీవు చెప్పినట్ల సిట్టింగ్ జడ్జీలు, ప్రజాసంఘాలు, మీడియా ముందుకు అన్ని ఆధారాలతో మీడియా ముందుకు వస్తానన్నారు. నా వద్ద అన్ని ఆధారాలతో పాటు, నీ అవినీతి, అక్రమాల చిట్టా ఉందని, దీనిపై త్వరలో ముఖ్యమంత్రి ని, డిప్యూటీ సీఎం ను, మంత్రి నారా లోకేష్ ను కలిసి అన్ని వివరిస్తానన్నాడు. నేను అన్ని ఆధారాలతో ఎక్కడికి రమ్మన్నా వస్తాను, నీకు దమ్ము, ధైర్యం ఉంటే అన్ని ఆధారాలతో రావాలని, లేకపోతే నీకు కూడా గాలి జనార్ధన రెడ్డి గతి పడుతుందన్నారు. నీవు రాజకీయ సన్యాసం చేయడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నగారి సాయం మరువలేను

**ఎస్సీ సెల్ నగరాధ్యక్షుడు సాకే వెంకటేశులు**

**వ్యక్తిగత కారణాలతోనే ఆత్మహత్యాయత్నం చేసుకున్నాను**

**ఎమ్మెల్యే దగ్గుపాటి 5లక్షలు ఖర్చు చేసి నన్ను కాపాడారు**

**కొందరు వ్యక్తులు దీన్ని రాజకీయం చేయడం తగదన్న వెంకటేశులు**




అనంతపురం అర్బన్, (**కదిలించే వార్త) జున్ 04:** ప్రాణాపాయ స్థితిలో ఉన్న సమయంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అందించిన సాయం నేను మరువలేనని ఎస్సీసెల్ అనంతపురం నగరాధ్యక్షుడు సాకే వెంకటేశులు అన్నారు. ఇటీవల అనంతపురం మినీ మహానాడులో విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నం చేసిన సాకే వెంకటేశులు పూర్తిగా కోలుకున్నారు. బెంగళూరు నుంచి వచ్చిన తర్వాత జరిగిన సంఘటన గురించి వివరించారు. నా వ్యక్తి గత కారణాలతోనే, క్షణికావేశంలో ఆ రోజు ఆత్మహత్యాయత్నం చేసుకున్నానన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ఒక సోదరుడిలా నన్ను కాపాడారన్నారు. ముందుగా సవేరా ఆసుపత్రికి తరలించి.. ఆ తర్వాత మెరుగైన చికిత్సలకు బెంగళూరుకు కూడా తీసుకెళ్లారన్నారు. 5లక్షల వరకు వైద్య ఖర్చులు భరించారని.. ప్రతి రోజు నా ఆరోగ్యం గురించి వాకబు చేస్తూనే ఉన్నారన్నారు. నన్ను ఇంతగా ఆదరించిన ఎమ్మెల్యే దగ్గుపాటిని నేను, నా కుటుంబ సభ్యులు ఎప్పటికీ మరువలేమన్నారు. ఇక నుంచి నా ప్రయాణం తనతోనేనని వెంకటేశులు స్పష్టం చేశారు. అయితే తాను ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయాన్ని, వైద్య చికిత్సల అంశాన్ని కూడా రాజకీయం చేశారని.. ఇది మంచిది కాదన్నారు. తనకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఒక సోదరుని కంటే ఎక్కువగా చూసుకున్నారని ఆయన్ని ఎప్పటికీ మరువలేనని సాకే వెంకటేష్ తెలిపారు.

## సుపరి పాలన మొదలై ఏడాది
# పురస్కరించుకొని ముగ్గుల పోటీలు
## జనసేన నాయకులు జీవి రమణ



కడప (కదిలించే వార్త) జున్ 04: కూటమిపాలన మొదలై సంవత్సరం అరాచక పాలన అంతమై ఏడాది పూర్తి అయిన సందర్భంగా దేవుని కడపలో ముగ్గుల పోటీలు జనసేన నాయకులు జి వి రమణ నిర్వహించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపుమేరకు సూపర్ పాలన మొదలై ఏడాది అయిన సందర్భంగా దేవుని కడపలో మహిళలకు ముగ్గుల పోటీలు జనసేన నాయకులు జీవి రమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకి తగిన ప్రోత్సవ బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవుని కడప రెండవ డివిజన్ ఇన్చార్జి ఆకుల గోపి, ప్రొద్దుటూరు జనసేన నాయకులు మాదాసు మురళి, గజ్జల సాయి, సాయి స్వరూప్, అబ్బన్న, రాజగోపాల్, తాజ్ షరీఫ్, తోట నాగరాజ్, రామ్, సిద్ధూ, కమలాపురం పిఓసి వేణుగోపాల్ రెడ్డి, రాము, తదితరులు జనసేన అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఆరోగ్యం
## డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ.బి.దేవి




అనంతపురం, (కదిలించే వార్త) జున్ 04: యోగాసనాలు వేయడం ద్వారా ఒత్తిడిని దూరం చేసుకోవచ్చునితద్వారా మానసిక ఆరోగ్యం చేకూరుతుందని డిఎం అండ్ హెచ్ఓ డా. ఈ. బి. దేవి , తెలిపారు. బుధవారం ఉదయం యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా విద్యా శాఖ ఆద్వర్యం లో స్థానిక పి టి సి ప్రాంగణం లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో మాట్లాడుతూ, నిత్యం యోగ చేయడం ద్వారా ప్రతి ఒక్కరిలోని ఒత్తిడి దూరమవుతుందన్నారు. మానవుని దైనందిక జీవితం ప్రస్తుతం ఉరుకుల పరుగుల మధ్య సాగుతోందని, ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయడం ద్వారా అనేక శారీరక రుగ్మతల నుండి కూడా బయటపడవచ్చున్నారు.



అలాగే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఆరోగ్య, ఆనంద,ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యం బాగుంటుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగ చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 750 మంది యోగ అభ్యాసకులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి శైలజ ,డి వి ఓ రమణ ,పి టి సి ప్రిన్సిపాల్ వాసుదేవన్ ,ఏ ఆర్ డి ఎస్ పి నీలకంఠ ,డి టి డబ్ల్యూ ఓ రామాంజినేయులు , ఎస్ ఎస్ టి వెల్ఫర్ డి డి కుష్బూ ,డి ఐ పి ఆర్ ఓ పి. గురుస్వామి శెట్టి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, , ఆయుష్ డిపార్ట్మెంట్ అధికారులు డా. లాల్య నాయక్, డా. భాస్కర్, యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజారావు, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, విద్యా శాఖ అనుబంధ శాఖల సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## జెఈఈ అడ్వాన్స్ 2025 ఫలితాలల్లో నారాయణ, శ్రీ చైతన్య మోసపూరిత ప్రకటనల పై చర్యలు తీసుకోవాలి....




అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జున్ 04: తప్పుడు ప్రకటనలతో విద్యార్థుల తల్లిదండ్రులను దగా చేస్తున్న మంత్రి నారాయణను మంత్రివర్గం నుండి తొలగించాలి. విద్యావ్యవస్థలో నీచ సంస్కృతిని పెంచుతున్న శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థలను బహిష్కరించాలి... చైతన్య, నారాయణ విద్యాసంస్థలు దొల్లతనం ఒకే ఫలితాలను రెండు విద్యాసంస్థలు ఎలా ప్రకటించుకుంటాయి...?? రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ జెఈఈ అడ్వాన్స్ 2025 ఫలితలాల్లో జాతీయ స్థాయిలో మజీద్ హుస్సేన్(హ. న. 251134112) 3 వ ర్యాంకు, అక్షంట్(హ. న. 254065055) అనే విద్యార్థి కి 6 వ ర్యాంకు రాగ నారాయణ, శ్రీ చైతన్య మోసపురితంగా మంగళవారం నాడు పత్రిక ప్రకటనాలల్లో మొదటి పేజీలల్లోనే ఇద్దరు విద్యార్థులను తమ కళాశాలల్లో చదివినట్లుగా వేయించుకోవడం నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థల నీచ సంస్కృతి బయట పడిందని రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ తెలిపారు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ విద్యనే వ్యాపారంగా, ఎలాంటి నైతికత లేకుండా, తమ విద్యా వ్యాపారం కోసం అడ్డా దారులు వెళ్తున్నరన్నారు... రాష్ట్రం ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వమే దోషిగా నిలబడాల్సి వస్తుందని అన్నారు ఎందుకంటె నారాయణ విద్యాసంస్థల అధిపతే మంత్రిగా వున్నారు కాబట్టి, ప్రజలల్లోకి దీని పై విస్తృతంగా చర్చ పెడతామని, తల్లిదండ్రులు గమనించి నీచ సంస్కృతిని నేర్పుతున్న శ్రీ చైతన్య నారాయణ విద్యా సంస్థలను బహిష్కరించాలని పిలుపునిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం కైపు రామాంజనేయులు, %=ాఖీ% నాయకులు శివ, నరసింహ, ఎం,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## బెంగళూరు-విజయవాడ హైవే ప్రాజెక్ట్ పనులు
### త్వరితగతిన పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్





కోడూరు తోపు,(కదిలించే వార్త) జున్ 04: బెంగళూరు నుండి విజయవాడ ఎక్స్ప్రెస్ హైవే ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం బెంగళూరు- విజయవాడ ఎక్స్ప్రెస్ హైవే ప్యాకేజీ 1 పనులను పరిశీలించారు కోడూరు తోపు వద్ద%చీఎ%-44 జంక్షన్ సమీపంలో, లో కి.మీ. 0౦280 వద్ద ట్రంపెట్ స్థానాన్ని కలెక్టర్ పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టు ద్వారా జిల్లాలో పనులు వేగవంతం చేయాలని ఇంజనీర్లను ఆదేశించారుఈ ప్రాజెక్ట్ బెంగళూరు, విజయవాడ మధ్య కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది, ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది, ఆర్థిక వృద్ధికి సహాయపడుతుంది జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుదారుని గ్యాంగ్ మొత్తం బయటకొచ్చింది

### దొంగే దొంగ అన్నట్టుగా ఉంది వైసీపీ వ్యవహారం
### హామీల పేరుతో ప్రజలను వంచించారు
### కాబట్టే 11సీట్లకు పరిమితమయ్యారు
### వెన్నుపోటు నిరసనలపై
### అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం
### వైసీపీకి ఏడాది క్రితమే బుద్ధి చెప్పినా
### వారింకా మారేలరదన్న దగ్గుపాటి



అనంతపురం అర్బన్,(కదిలించే వార్త) జున్ 04: ఏపీలో వెన్నుపోటుదారుని గ్యాంగ్ మొత్తం ఒక్కసారి బయటకొచ్చిందని.. వైసీపీ నాయకులనుద్దేశించి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర వ్యాప్తంగా వారు చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమంపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగే దొంగ అన్నట్టుగా ఉంది జగన్ రెడ్డి వ్యవహారం అంటూ విరుచుకపడ్డారు. ప్రజల తీర్పును చూసి జగన్‌కు మైండ్ బ్లాక్ అయి ఏడాది కాలంగా ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. జగన్ రెడ్డికి మించిన వెన్నుపోటు దారుడు, కత్తిపోటు దారుడు మరెవరూ ఉండరన్నారు. వాటికి ఆయనే బ్రాండ్ అంబాసిడర్ అంటూ ఎద్దేవా చేశారు. తల్లిని చెల్లిని తరిమేసి బాబాయిని ఏం చేశాడో అందరూ చూశారన్నారు. ఆయనకు విలువల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. మీరు అరచకాలు మోసం చూసే ప్రజలు గతంలో ఎప్పుడూ లేని విధంగా తీర్పునిచ్చారన్నారు. కూటమి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో సీట్లు గెలిచిందని.. మీరు కేవలం 6 శాతం సీట్లు గెలిచిన విషయం మర్చిపోయారా అంటూ నిలదీశారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా వైసీపీని భూస్థాపితం చేయాలనే ప్రజలు ఇలాంటి తీర్పునిచ్చారన్నారు. ఈ సంవత్సర కాలంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల మన్ననలు పొందామన్నారు. కేంద్ర ప్రభుత్వం మోదీ సహకారంతో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. ఇప్పటికే 70శాతం హామీలు నెరవేర్చామని.. అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవా, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి కూడా త్వరలోనే అమలవుతాయన్నారు. రాష్ట్రంలో ప్రజల సమస్యల కంటే ఆయన ఎక్కడ శవ రాజకీయాలు చేస్తున్నారన్నారు. రౌడీ షీటర్లను, గంజాయి స్మగ్లర్లను పోలీసులు దండిస్తే వారిని పరామర్శించేందుకు జగన్ వెళ్లారంటే ఆయన మనస్తత్వం ఎలాంటిదో అందరికీ అర్థమవుతోందన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా ఉండటం కానీ.. అభివృద్ధి వైపు పయణించడం జగన్ కు ఇష్టం ఉండదని.. అందుకే ఇలా ఏదో ఒక హడావిడి చేస్తుంటారన్నారు. ఇప్పటికైనా వైసీపీ తన పద్ధతి మార్చుకోకపోతే.. ప్రజలే ఆ పార్టీని శాశ్వతంగా భూస్థాపితం చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు...

# ప్రజల తీర్పుకి సంవత్సరం పూర్తి

- చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు
- సంబరాలు జరుపుకున్న టిడిపి శ్రేణులు
- జగన్ పాలనలో అభివృద్ధి అస్తవ్యస్తం
- టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఈటె స్వామిదాసు



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) జున్ 04: తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా సోమనాథ్ నగర్ లోని ఏజీ చర్చిలో కేక్ కట్ చేసి వేడుకలను తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాసు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటె స్వామిదాసు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి సంవత్సరం పూర్తి అయిందని అందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించారని, అప్పుల వల్లే గత ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ఓటమి చవిచూసారన్నారు. రాష్ట్ర రాజధాని నిర్మాణాన్ని ఆపేసి మూడు రాజధానులు అంటూ కొత్త కొరవడిని తెరలేపి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారన్నారు. జగన్ రెడ్డి తల్లిని, చెల్లిని వైసిపి కార్యక్రమాలకు దూరం పెట్టి వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రజలు తీవ్ర అన్యాలకు గురైయ్యారని, వారు చేసిన అన్యాయాలు, అక్రమాలు రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని అందుకే గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వానికి ఒక్కసారి అధికారం చేతికి ఇస్తే 30 ఏళ్లు వెనక్కి నెట్టారని ఎద్దేవా చేశారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోతున్న సమయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా పయనిస్తారని భావంతో రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి అధిక సంఖ్యలో ఓట్లు వేసి అధికారాన్ని పట్టం కట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం పట్ల నిజాయితీగా ఉంటారని, రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం తన రెండు కళ్ళుగా భావించి అభివృద్ధిని అందిస్తారని తెలియజేశారు. రాష్ట్ర ప్రజలు భవిష్యత్తు తరాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారని ఈ సందర్భంగా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డిస్టిక్ పాస్టర్స్ వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షుడు యెషయా, పాస్టర్ దానియేలు, పాస్టర్ ఇస్సాకు, పాస్టర్ శాంతి వర్ధన్, పాస్టర్ సునీల్ కుమార్, పాస్టర్ జె.జోసెఫ్, పాస్టర్ సురేష్, పాస్టర్ జెఈ కన్నరాజు, విశాంత రాజు, పాస్టర్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంసకారుడిని తరిమికొట్టి...విజనరీకి స్వాగతం చెప్పిన సుదినం జూన్-4

### రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి,
### సంక్షేమాన్ని జగన్ ఓర్చుకోలేకపోతున్నాడు
### - జగన్ ఎప్పుడూ నేరస్తులు,
### హంతకుల పక్షమే తప్ప, ప్రజల పక్షం కాదు...
### - ఓటమిని జీర్ణించుకోలేక కుల,
### మత విద్వేషాలు రెచ్చగొడుతున్న జగన్..
### - వైసీపీ ఉడత ఊపులకు భయపడేవారు
### ఇక్కడ ఎవ్వరూ లేరు...
### - మడకశిర శాసనసభ్యులు,
### టీటీడీ బోర్డు మెంబర్ ఎం.ఎస్.రాజు..




మడకశిర, (కదిలించే వార్త) జున్ 04: వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, విధ్వంసకారుడు జగన్మోహన్ రెడ్డికి సెలవు చెప్పి, విజనరీకి ఈ రాష్ట్ర ప్రజలు స్వాగతం పలికిన సుదినం జూన్-4 అని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు అధికారాన్ని ఇచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎం.ఎస్.రాజు అనంతపురం అతిథి గృహం లోని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విధ్వంసకారుడిని, దుర్మార్గపు పాలనను రాష్ట్ర ప్రజలు వద్దు అనుకుని, విజనరీ లీడర్ కు స్వాగతం పలికిన సుదినం జూన్-4. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. రాజధానిని నిర్వీర్యం చేశారు. పోలవరాన్ని గోదావరిలో ముంచారు. పారిశ్రామికవేత్తలను బెదిరించి రాష్ట్రం నుండి తరిమేశారు. విధ్వంసం నుండి వికాసం వైపు చంద్రబాబుగారు రాష్ట్రాన్ని ముందుకు నడపడాన్ని జీర్ణించుకోలేక జగన్మోహన్ రెడ్డి, వైసీపీ విషం కక్కుతున్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా శవం ఉంటే, రౌడీషీటర్లు, సంఘవిద్రోహ శక్తులు జైలుకు వెళితే తప్ప ఏపీకి రానటువంటి జగన్ నేడు వెన్నుపోటు గురించి మాట్లాడుతున్నాడు. ప్రజలకు అన్యాయం జరిగితే ప్రజల కోసం ఉద్యమాలు చేయడం సహజం. ప్రజాపోరాటాలు చేసేవారు ఇచ్చే పిలుపు కూడా ఒక స్థాయిలో ఉంటుంది. కానీ జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని, నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసే విధంగా వెన్నుపోటు దినోత్సవంగా పిలుపునివ్వడం జగన్ రాక్షస, సైకో, నేరపూరిత మనస్తత్వానికి నిదర్శనం. రోశయ్యగారు, కిరణ్ కుమార్ రెడ్డి గారు, చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా జగన్ ఇలాంటి నీచ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు. వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి జగన్ ఐదేళ్లు తీసుకుంటే, చంద్రబాబుగారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ వెయ్యి రూపాయలకు పెంచి విడుదల చేశారు.రాష్ట్ర ప్రజలకు రాజధాని ఏదో చెప్పుకోలేని స్థితిని తెచ్చిన జగన్మోహన్ రెడ్డికి నోరు తెరిచే అర్హత ఉందా? తన ఐదేళ్ల పాలనలో తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రాని జగన్మోహన్ రెడ్డి, రాష్ట్రంలో గుంతలు పడిన రోడ్లను కనీసం పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రజలు రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నా పట్టనట్టు వ్యవహరించాడు.

అసలైన వెన్నుపోటుదారుడు జగన్మోహన్ రెడ్డే...

తనకు రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచాడు. శివకుమార్ అనే వ్యక్తి స్థాపించిన వైసీపీ పార్టీని జగన్మోహన్ రెడ్డి మోసం చేసి లాక్కుని, అతనికి వెన్నుపోటు పొడిచాడు. లక్షకోట్లు అక్రమంగా దోచుకున్న జగన్మోహన్ రెడ్డి 16నెలలు జైల్లో ఉంటే వైసీపీని తన భుజస్కంధాలపై మోసిన తన తల్లి, చెల్లికి అధికారంలోకి వచ్చాక వెన్నుపోటు పొడిచాడు. కన్నతల్లికి ఆస్తుల విషయంలో వెన్నుపోటు పొడిచి రోడ్డున పడేశాడు.

**రౌడీషీటర్లు, హంతకులకు జగన్ పరామర్శించడం నేర మనస్తత్వానికి నిదర్శనం :**

జగన్మోహన్ రెడ్డికి బుద్ధి, జ్ఞానం లేదు. రౌడీ షీటర్లు, గంజాయి స్మగ్లర్లు, ప్రజలను ఇబ్బందులుపెట్టేవారిని పోలీసులు కఠినంగా శిక్షిస్తే...అలాంటి నేరస్తులను జగన్మోహన్ రెడ్డి వెళ్లి పరామర్శించడం జగన్ నేర మనస్తత్వానికి నిదర్శనం. జగన్ పాలనలో దళితులపై దమనకాండ జరిగితే వారి కుటుంబాల్లో కనీసం ఒక్కరిని కూడా జగన్ వెళ్లి ఎందుకు పరామర్శించలేదు? జగన్ అధికారంలో ఉండగా ఏపీని గంజాయికి క్యాపిటల్ గా మార్చాడు. నేడు గంజాయి బ్యాచ్ కి తగిన శాస్తి జరుగుతుంటే వారికి అండగా నిలబడడమే లక్ష్యంగా జగన్ తీరు బాధాకరం. జగన్ తన పాలనలో రాష్ట్రాన్ని 30ఏళ్లు వెనక్కి నెట్టి, నేడు ఏమీ ఎరుగని సుద్దపూసలా కబుర్లు చెప్పడం సిగ్గు చేటు. అన్ని రంగాల్లో వెనుకబడిపోయిన రాష్ట్రాన్ని నేడు చంద్రబాబుగారు, కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే ఎందుకు జీర్ణించుకోలేకపోతున్నాడు? ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తారీఖున జీతాలు, పెన్షన్లు ఇవ్వకుండా వేధించిన జగన్మోహన్ రెడ్డి నేడు వారు సంతోషంగా ఉంటే నచ్చడం లేదు.

**ఆర్థిక ఇబ్బందుల్లోనూ సంక్షేమమే ధ్యేయంగా కూటమి పనిచేస్తోంది :**

జగన్ ఐదేళ్లలో సుమారు రూ.11లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయాడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం ఆర్థిక కష్టాల్లో కూడా తీవ్రంగా శ్రమిస్తోంది. అమ్మ ఒడి పథకాన్ని జగన్ అమలు చేయడానికి సమయం తీసుకోలేదా? రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు జగన్ ఒక్క రూపాయి అయినా ఖర్చుపెట్టాడా? రాయలసీమ నీటి ప్రాజెక్టులకు జగన్ కనీసం ఒక్క రూపాయి ఖర్చుపెట్టాడా? తట్టడు మట్టి తీసి పూడిక తీయించాడా? పోలవరాన్ని ఏమైనా ముందుకు తీసుకెళ్లాడా? రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఒక్క రైతు కుటుంబాన్ని అయినా ఆదుకున్నాడా? ఇలాంటి వాళ్లు నేడు నీతులు మాట్లాడడం దారుణం. నీ నేరాలను నిలదీసిన న్యాయవ్యవస్థల మీద నీ సైకోలతో దాడి చేయించిన నువ్వు నేడు నీతులు మాట్లాడడం హాస్యాస్పదం.

చీకటి జీఓలు తెచ్చిన జగన్ కు మాట్లాడే నైతిక హక్కు లేదు :

జీఓ నంబర్-1 తెచ్చి ప్రజాస్వామ్యంపై దాడికి పాల్పడిన జగన్ కు నేడు రాష్ట్రం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న ప్రభుత్వంపై బురదజిమ్మడం జగన్ విధ్వంసపూరిత మనస్తత్వానికి నిదర్శనం. వైసీపీకి, జగన్మోహన్ రెడ్డికి నిజాన్ని అబద్ధంగా.....అబద్ధాన్ని నిజంగా చిత్రీకరించడం, వ్యక్తిత్వ హననానికి పాల్పడడం వెన్నతోపెట్టిన విద్య. జగన్ చెప్పే అబద్ధాలన్నింటినీ ప్రజలు నమ్ముతారు అనుకోవడం మీ అవివేకం. మిమ్మల్ని ప్రజలు ఎందుకు ఛీ కొట్టారో ఆలోచించకుండా....ప్రజలకు మంచి చేసే ప్రభుత్వంపై కుట్రపూరిత దాడి చేయడం అన్యాయం, ప్రజాద్రోహం. జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని హెచ్చరిస్తున్నాం.

**మీ ఉడత ఊపులకు భయపడేవారు ఎవరూ లేరు తోపుదుర్తి....:**

జగన్ ఫోటో చూస్తే భయపడిపోతున్నారని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతున్నాడు. సైకోలకు, ఫ్యాక్షనిస్టులకు వైసీపీ వాళ్లు భయపడతారేమో కానీ, టీడీపీ కార్యకర్తలు నాయకులు భయపడరు. జగన్మోహన్ రెడ్డి ఫోటో ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో ఉంటే నడిరోడ్డుమీదకు తీసుకొచ్చి పగలకొట్టండి అని పిలుపునిచ్చాను. నీకు అవేమీ వినపడలేదా? నువ్వు మీసాలు తిప్పినంత మాత్రాన ఎవరూ భయపడే పరిస్థితి లేదు. హంద్రీనీవా గురించి, రైతుల గురించి మాట్లాడే నువ్వు, వైసీపీ నాయకులు హంద్రీనీవా ద్వారా చుక్క నీరు కూడా తీసుకురాలేకపోయిన నువ్వు సిగ్గుతో తల దించుకోవాలి. మీ బెదిరింపులకు ఇక్కడ బెదిరేవారు ఎవ్వరూ లేరు. మీరు ఏ విధానంలో ముందుకొస్తారో, మీకు బుద్ధి చెప్పడానికి మేం సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దు అని హెచ్చరిస్తున్నాం అన్నారు.

# యోగాతో శారీరక రుగ్మతలు దూరం

### ప్రతీ ఒక్కరూ యోగాసనాలు వేయాలి
### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్
### మనసు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండాలంటే
### యోగాసనాలు చేయాలి స్థానిక ఎమ్మెల్యే
### యోగాసనాలు వేసిన కలెక్టర్, ఎమ్మెల్యే







కదిరి,(కదిలించే వార్త) జున్ 04: ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, యోగాసనాలతో శారీరక రుగ్మతలు దూరం అవుతాయని జిల్లా టీఎస్ చేతన్ అన్నారు. బుధవారం ప్రముఖ పర్యాటక ప్రదేశం కదిరి యోగాంధ్ర లో భాగంగా కదిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం దగ్గర తేరు బజారు లో పర్యాటక శాఖ యోగాదినోత్సవ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాతో శారీరక రుగ్మతలు దూరం మనసు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు వేయాలన్నారు. ప్రతీరోజు యోగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటి వద్ద లేదా పార్క్ వద్ద ప్రతీ రోజు యోగాసనాలు వేసుకోవచ్చున్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి పాల్గొననున్న కార్యక్రమం లో 5 లక్షల మందితో నిర్వహించనున్నట్లు వివరించారు. మే 21 వ తేదీన పుట్టపర్తి నుండి నుండి యోగాంధ్ర ప్రారంభిందం జరిగిందని, ఇటీవల చారిత్రక ప్రదేశమైన పుట్టపర్తి నందు రెండు వేల మందితో యోగాసనాలు చేయించినట్లు వివరించారు. శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ, మనస్సు, శ్వాస, వ్యాయామమే యోగా అన్నారు. అటువంటి యోగాని ప్రతిరోజు ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలని, దాని ద్వారా ఆరోగ్యం బాగుపడుతుందన్నారు. నిత్యంయోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. తద్వారా ఆసుపత్రులలో రోగులసంఖ్యకూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు. ఇన్స్పెక్టర్లు నారాయణ, నారాయణమూర్తి వ్యవహరించారు. మాజీ ఎమ్మెల్యే ఏం.ఎస్. పార్థసారథి గారు,పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మున్సిపల్ చైర్మన్ దిల్షాద్ ఉన్నీసా బహుద్దీన్,మున్సిపల్ చైర్మన్ లు, సెగు సుధారాణి బాబయ్య, రాజశేఖర్ ఆచారి, ఈ కార్యక్రమంలో ఆర్డీవో శర్మ, టూరిజం అధికారి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ కాలం కంటే ఆంక్షలు ఎక్కువయ్యాయి: సమన్వయ కర్త రంగయ్య, ఉమామహేశ్వర నాయుడు, తిప్పేస్వామి...






కళ్యాణదుర్గం, (కదిలించే వార్త) జూన్ 04: ప్రస్తుత కూటమి పాలన బ్రిటిష్ పాలన కంటే ఆంక్షలు ఎక్కువయ్యాయని వైసీపీ నేతలు రంగయ్య, ఉమామహేశ్వర నాయుడు, తిప్పేస్వామి లు ధ్వజమెత్తారు. 04-06-2025 న అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త తలారి రంగయ్య తో కలిసి వారి పార్టీ తలపెట్టిన వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిటి ఆసుపత్రి నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ కూటమి పాలనపై ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడిచిపోయిన సూపర్ సిక్స్ ఊసే లేదని, వీటి గురించి గొంతు విప్పే వారిపై అక్రమ కేసులు బనయించి రాష్ట్ర ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందని వీటన్నిటిని తమ అధినేత %ఎం% జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కన్వీనర్లు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, గ్రామపంచాయతీ సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు,పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## అనంతలో హెూరెత్తిన 'వెన్నుపోటు' నినాదం



అనంతపురం, (కదిలించే వార్త) జూన్ 04: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అనంతపురంలో 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ... హాజరైన వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అనంతపురంలోని పాతూరు చెన్నకేశవస్వామి దేవాలయం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు కొనసాగిన ర్యాలీ కూటమి ఏడాది పాలన వైఫల్యాలను గుర్తు చేస్తూ కదంతొక్కిన వైసీపీ శ్రేణులు బాబు ష్యూరిటీ ఇస్తే మోసం గ్యారంటీ అంటూ నినాదాలు.. ప్లకార్డుల ప్రదర్శిస్తూ ర్యాలీ కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు



## పీ4పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష



అమరావతి, (కదిలించే వార్త) జూన్ 04: అమరావతి : ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో బుధవారం పీ4 కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్, రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





అనంతపురం, (కదిలించే వార్త) జూన్ 04: ఈనెల 5వ తేదీన నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025 ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారిద్దామనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆత్మకూరు మండలం పంపనూరు వద్దనున్న నగరవనంలో ఈనెల 5వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవం జిల్లా కార్యక్రమం కోసం ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలన్నారు. మంచి స్ఫూర్తితో ప్లాంటేషన్ కార్యక్రమాన్ని చేపట్టాలని, ప్లాంటేషన్ జిల్లాకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు కూడా ప్లాంటేషన్ చేపట్టాలని, 5వ తేదీ తర్వాత ప్రతిరోజు ఒక శాఖ తరపున నిర్వహించే ప్లాంటేషన్ కార్యక్రమంలో తాను పాల్గొనడం జరుగుతుందన్నారు. నగరం, పట్టణ ప్రాంతాల్లో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టడం జరుగుతోందని, మొక్కలు నాటిన తర్వాత వాటిని సంరక్షించేలా ఒక్కో మొక్కను ఒకరికి దత్తత ఇవ్వాలని, వారి చేత మొక్కలను సంరక్షిస్తానని ప్రతిజ్ఞ చేయించాలన్నారు. మొక్కలను నాటిన తర్వాత దానిని జియో ట్యాగ్ చేయాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2025 కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ గురు ప్రభాకర్, డ్వామా పిడి సలీం భాష, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో రామసుబ్బయ్య, డిసిఓ అరుణకుమారి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ మునిప్రసాద్, నగరపాలక సంస్థ ఈఈ షాకీర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నెరవేరిన అనంతవాసుల కల

### అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు మెమూ రైలు ప్రారంభం

### జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, తదితరులు..

### అనంతపురం రైల్వేస్టేషన్ నుంచి ప్రసన్నాయనపల్లి స్టేషన్ వరకు రైలులో ప్రయాణించిన ఎంపీ, ఎమ్మెల్యే, రైల్వే అధికారులు..

### మహిళా నాయకులు లక్ష్మీనాయుడమ్మ, స్వరూప, బల్ల పల్లవి,, గాండ్ల విశాలాక్షి, పెండ్యాల శ్రీలత, యామిని బాల, పాల్గొన్నారు






అనంతపురం, (కదిలించే వార్త) జూన్ 04: అనంతపురం రైల్వేస్టేషన్ లో బుధవారం అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు (రైలు నం. 66560 అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు మెమూ) రైలును జెండా ఊపి ప్రారంభించే కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైలును ప్రారంభించి అనంతపురం రైల్వే స్టేషన్ నుంచి ప్రసన్నాయన పల్లి రైల్వేస్టేషన్ వరకు రైలులో ఎంపీ, ఎమ్మెల్యే, రైల్వే అధికారులు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురం నుంచి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలు ఏర్పాటు చేసే సువర్ణావకాశం తమకు లభించిందన్నారు. అనంతపురం నుంచి బెంగళూరుకు ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు, విద్యార్థులు కేవలం 50 రూపాయలతో వెళ్ళవచ్చున్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రులు అశ్విని వైష్ణవ్, వి.సోమన్న సహకారంతో అనంతపురం నుంచి కె.ఎస్.ఆర్ బెంగళూరుకు రైలును విజయవంతంగా ఏర్పాటు చేసుకున్నామని, ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో ఈ రైలు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నుంచి బెంగళూరు వెళ్లేదని, వెస్ట్రన్ రైల్వే ఆధ్వర్యంలో ఉన్న పుట్టపర్తి - బెంగుళూరు నుంచి, సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో అనంతపురం నుంచి రైలు ఏర్పాటు చేయాలంటే ప్రత్యేకంగా పైలట్ కావాల్సి ఉందని చెప్పారని, ఈ విషయమై రైల్వే మంత్రి సోమన్నతో మాట్లాడితే, ఆయన రైల్వే అధికారులతో మాట్లాడి రైల్వే కోర్టుకు వెళ్లారని, తాము పట్టుదలతో అనంతపురం బెంగళూరు రైలు పోరాడి సాధించుకున్నామన్నారు. ఎంతో కష్టసాధ్యమైన పనిని ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రెండు ప్రాంతాల రైల్వే అధికారుల సహకారంతో ఏర్పాటు చేసుకున్నామని, ఈ రైలు ఈ ప్రాంత వాసులకు ఎంతో ఉపయోగకరమన్నారు. గతంలో 8 బోగిలతో నడుస్తుండగా, ఇప్పుడు 12 బోగిలతో అనంతపురం నుంచి బెంగళూరుకు రైలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గుంతకల్లు నుంచి బెంగళూరుకు కూడా ట్రైన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. ఈ రైలు ఏర్పాటు చేయడం పట్ల నగరవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. తమ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిందని, ప్రజల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు. ఇప్పటికే పెన్షన్, గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, తల్లికి వందనం, ఇతర పథకాలు కూడా అమలు చేస్తామన్నారు. జిల్లాలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని, ఇందుకు జిల్లా కలెక్టర్ బాగా పని చేస్తున్నారన్నారు. కేంద్రం గుంతకల్లు డివిజన్ కి 500 కోట్ల రూపాయలను కేటాయించారని,



అనంతపురం రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులను 50 కోట్ల రూపాయలతో చేపడుతున్నారని, ధర్మవరం, తాడిపత్రి, గుంతకల్లు, హిందూపురం రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతపురం స్టేషన్ లో త్వరలోనే వాటరింగ్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని డిఆర్ఎంకి సూచించారు. అనంతపురం మీదుగా విజయవాడ నుంచి బెంగళూరుకు వందే భారత్ ఎక్స్ప్రెస్ ట్రైన్ ని ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. యశ్వంతపూర్ నుంచి మచిలీపట్నం వెళ్లే మచిలీపట్నం ఎక్స్ప్రెస్ ప్రతిరోజు వెళ్లేలా చూడాలని, యశ్వంతపూర్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే రాజధాని ఎక్స్ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే ఎక్స్ప్రెస్ యాడికి మండలం రాయల్ చెరువులో నిలపాలని, యశ్వంతపూర్ నుంచి లాతూర్ రోడ్ కు వెళ్లే ఎక్స్ప్రెస్ అనంతపురంలో నిలపాలని, యశ్వంతపూర్ నుంచి బీదర్ వెళ్లే ఎక్స్ప్రెస్ అనంతపురంలో నిలపాలని, ఇందుకు రైల్వే అధికారుల కృషి చేయాలని సూచించారు. గార్లదిన్నె మండలంలోని గార్లదిన్నె నుంచి పెనకచెర్లకు వెళ్లే రోడ్డులో, అనంతపురం - ఎద్దులపల్లికి వెళ్లే రోడ్ లో, కొండాపురం క్రాస్ నుంచి పామిడి మండలం వెళ్లేదారిలో అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ పండుగ వాతావరణంలో అనంతపురం - కె.ఎస్.ఆర్ బెంగళూరు రైలు ప్రారంభించు కుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం వచ్చి 1 సంవత్సరం అయ్యిందని, ఈ సందర్భంగా ఈరోజు ఈ కార్యక్రమం చేయడం సంతోషకరమన్నారు. అనంతపురం, హిందూపురం ఎంపీలు అంబికా లక్ష్మినారాయణ, పార్థసారథి పార్లమెంట్ లో మాట్లాడారని, ఎన్నో ఏళ్ల కల అయిన



అనంతపురం నుంచి బెంగళూరుకి రైలు వచ్చేలా కృషి చేశారన్నారు. ఈ రైలులో కేవలం 50 రూపాయలతో బెంగళూరుకు వెళ్ళవచ్చుని, ఈ రైలు వచ్చేందుకు ఎంతగానో కృషి చేసిన ఎంపీ అంబికాకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం నుంచి సాయంత్రం కూడా బెంగళూరుకి రైలు ఏర్పాటు చేసేలా కృషి చేయాలని, ఈ విషయమై పార్లమెంట్ లో మాట్లాడాలన్నారు. అలాగే అనంతపురం నుంచి విజయవాడకు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని, విజయవాడకు వెళ్లాలంటే ఇక్కడి నుంచి ప్రత్యేకంగా రైలు ఏర్పాటు చేయాలని, ఉన్న రైలుకు ప్రత్యేకంగా రెండు బోగీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళి, డిసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం డైరెక్టర్ ఈశ్వర్, మెడికల్ బోర్డు మెంబర్స్ రమణ, నరసింహులు, సౌత్ సెంట్రల్ రైల్వే డీజీఎం ఉదయ్ నాథ్, రైల్వే సీనియర్ డీసీఎం మనోజ్, సీనియర్ డిఓఎం శ్రవణ్ కుమార్, సీనియర్ డిఈఈ / టిఆర్డి సుదర్శన్ రెడ్డి, ఎడిఆర్ఎం సుధాకర్, రైల్వే స్టేషన్ మాస్టర్ అశోక్ కుమార్, స్టేషన్ ఎస్సిఈ మెంబర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరతను...?

### విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలం...

### ఉద్యోగాలు ఇప్పిస్తానని దళితుల వద్దే లంచాలు మింగిన ఘనుడు..

### 2019లో ఎనర్జీ అసిస్టెంట్ల పోస్టుల్లోనూ భారీ కుంభకోణం

### వితంతు ఉద్యోగినీలను వదలని వైనం...

### రియల్ ఎస్టేట్ బ్రోకర్ గా అవతారం ఎత్తిన ఆఫీసర్...




అనంతపురం, (కదిలించే వార్త) జూన్ 04: ఎవరతను..? విద్యుత్ శాఖలో అతని ఎవరో అందరికీ తెలిసినా..? పైకి మాత్రం ఎవరతను అన్నట్టుగానే వ్యవహరిస్తారు. అందుకు కారణం ఆయన పెట్టిన భయమే. ఔను.. ఇది ముమ్మాటికి నిజమే. అనంతపురం విద్యుత్ శాఖలో అవినీతి తిమింగళంగా సొంత శాఖలోని కిందిస్థాయి ఉద్యోగ సిబ్బందిని తన అవినీతి దాహంతో చేప పిల్లల్ని మింగేసినట్టు మింగేసాడు. ఇప్పటికే మింగేస్తూనే ఉన్నాడు. అసలు ఇతను ఏమి చేశాడని క్షుణ్ణంగా కాకుండా ప్రస్తుతానికి టూకీగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఉద్యోగాలు ఇప్పిస్తానని దళితుల వద్ద లంచాలు మింగిన ఈ ఘనుడు 2019లో ఎనర్జీ అసిస్టెంట్ ల పోస్టులనూ భారీ కుంభకోణానికే పాల్పడ్డాడు. ఇతనిలో ఉన్న మరో దుర్మార్గపు కోణం గురించి తెలిస్తే ఎవరైనా చీకరించుకోక మానరు. తన సహచర, తన వద్ద పనిచేసిన ఉద్యోగ సిబ్బంది మరణిస్తే ఆయా కుటుంబాల్లో కారుణ్య నియామకం పొందిన వితంతువులను సైతం వదలని వైనం ఏవగించుకునేలా చేస్తుంది. రియల్ ఎస్టేట్ ఆఫీసర్గా అవుతారమెత్తిన ఈ అవినీతి తిమింగలం ముసుగును"కదిలించే వార్త" ఒక్కొక్క కథనంలో పాఠకుల ముందుకు తీసుకురాబోతోంది.

## ఈనెల 9వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

- : విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- : అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలి

- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, (కదిలించే వార్త) జూన్ 04: విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9వతేదీన రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించనున్నారని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేయలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖపట్నం నుంచి రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న నేపథ్యంలో, జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ ని సర్వం సిద్ధం చేయాలన్నారు. ప్రారంభోత్సవానికి ఐదు రోజులు మాత్రమే సమయం ఉన్న నేపథ్యంలో అడ్మిన్ బిల్డింగ్ లో ఆర్.అండ్.బి నుంచి ఇంచార్జ్ అధికారులను నియమించి అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. అడ్మిన్ బిల్డింగ్ లో క్లీనింగ్, పెయింటింగ్, ఎలక్ట్రిసిటీ పనులు, అవసరం మేరకు ఫర్నిచర్ ఏర్పాటు చేయడం వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. భవనంలో ఉన్న మెటీరియల్ ని ఉపయోగించుకోవాలని, అవసరమైన మెటీరియల్ ని తీసుకురావాలన్నారు. ఆయా శాఖల అధికారులు అన్ని పనులను దగ్గరుండి సమానంగా చేపట్టాలన్నారు. అడ్మిన్ బిల్డింగ్ ముందు భాగాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, లోటుపాట్ల లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఎస్ఈ వి.రాజగోపాల్, జేఎన్టీయూ సిబ్బంది భానుమూర్తి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక దుకాణాలకు నిత్యావసర సరుకుల రవాణా సక్రమంగా జరగాలి

### లేకపోతే సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటాం

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

అనంతపురం, (కదిలించే వార్త) జూన్ 04: ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక దుకాణాలకు నిత్యావసర సరుకుల రవాణా సక్రమంగా జరగాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. బుధవారం రాప్తాడు మండలంలోని పౌరసరఫరాల శాఖ ఎంఎల్ఎస్ పాయింట్ ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి చౌక దుకాణాలకు నిత్యావసర సరుకుల రవాణా నిర్ణీత సమయంలో జరగాలని లేకపోతే సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ లోని హమాలీలు సమయానుగుణంగా పనిచేయాలని, ఏదైనా నిర్లక్ష్యం వహిస్తే వారిని విధుల నుంచి తొలగించి కొత్తవారిని నియమించుకోవడం జరుగుతుందన్నారు. హమాలీలు ప్రతిరోజు నిర్ణీత సమయంలో హాజరుకావాలని, అలాగే నిత్యావసర సరుకులు రవాణా ఎప్పటికప్పుడు వేగంగా జరగాలని ఆదేశించారు. అలాగే గోదాంలో ఉన్న నిత్యావసర సరుకులకు సంబంధించిన రిజిస్టర్ లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైయి డిఎం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో ఇన్ఫెక్షన్ల ముప్పు...

వర్షాకాలం వచ్చిందంటే చాలు, ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు కూడా పొంచి ఉంటాయి. వాతావరణంలో తేమ పెరగడం, నీరు నిలిచిపోవడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్ వంటివి వృద్ధి చెందడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. దీనివల్ల వివిధ రకాల ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మురుగునీటి వ్యవస్థ సరిగా లేకపోవడం, నీరు నిలిచిపోవడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలుతాయి. కలుషిత నీటి వల్ల కలరా, టైఫాయిడ్, హెపటైటిస్ ఏ వంటి జీర్ణకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా, వాతావరణంలోని తేమ, సూర్యరశ్మి తగినంతగా లేకపోవడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గి చర్మవ్యాధులు, శ్వాసకోశ సమస్యలు తలెత్తవచ్చు. ఈ నేపథ్యంలో, వర్షాకాలంలో ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.

వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లను నివారించడానికి పాటించాల్సిన 10 ముఖ్యమైన చిట్కాలు

. కాచి వడపోసిన లేదా ఫిల్టర్ చేసిన నీటినే తాగాలి: వర్షపు నీరు ప్రవహించడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉంది. శుద్ధి చేయని నీరు తాగడం వల్ల కలరా, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు రావచ్చు. నీటిని బాగా మరిగించడం లేదా నమ్మకమైన వాటర్ ప్యూరిఫైయర్‌ను ఉపయోగించడం వల్ల హానికరమైన సూక్ష్మక్రిములు నశించిపోతాయి. తద్వారా మన జీర్ణవ్యవస్థ, రోగనిరోధక శక్తి సురక్షితంగా ఉంటాయి. బయటి ఆహారం, పచ్చి కూరగాయలకు దూరంగా ఉండాలి: వీధుల్లో అమ్మే ఆహార పదార్థాలపై ఈగలు వాలడం, అధిక తేమ, అపరిశుభ్రమైన వాతావరణం వల్ల అవి త్వరగా కలుషితమవుతాయి. వర్షాకాలంలో బయట అమ్మే పచ్చి సలాడ్లు, పచ్చళ్లు, పండ్ల రసాలు వంటి వాటికి దూరంగా ఉండటం ద్వారా ఫుడ్ పాయిజనింగ్, జీర్ణకోశ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందవచ్చు. తడి ప్రదేశాల్లో రక్షణనిచ్చే పాదరక్షలు ధరించాలి: నీటి గుంటలు, బురదలో నడవడం వల్ల కాళ్లకు ఫంగల్ ఇన్ఫెక్షన్లు, లెప్టోస్పిరోసిస్ వంటి చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

# ఆలియా కేన్స్ ఆరంగేట్రం రెస్పాన్స్ ఇదీ



ఇండియా- పాక్ ఉద్రిక్తతల కారణంగా ఆలియా భట్ కేన్స్ 2025 ఆరంగేట్రాన్ని వాయిదా వేసుకుందని ప్రచారం సాగింది. కేన్స్ లో మొదటి రోజే ఆలియా అడుగుపెట్టాల్సింది...

కానీ అది జరగలేదు. దానికి కారణం భారత్ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం.. అంటూ ప్రచారం సాగింది. ఎట్టకేలకు ఆలియా భట్ ఫ్రెంచ్ రివేరా వేదికగా జరుగుతున్న కేన్స్ ఉత్సవాల్లో పాల్గొంది. ఈ వేడుకల్లో ఆలియా ధరించిన ప్రత్యేకమైన డిజైనర్ దుస్తులు అందరి దృష్టిని ఆకర్షించాయి. కేన్స్ రెడ్ కార్పెట్‌పై తొలిసారి ఆరంగేట్రం చేస్తున్న ఆలియా ఆర్గాన్జా ఎనామెల్ ఫ్లోరల్ ఐవరీ రఫ్ఫ్‌తో ఎంబ్రాయిడరీ చేసిన ఆఫ్-షోల్డర్ బస్టియర్ గౌనులో ప్రత్యక్షమైంది. ఈ లుక్ చాలా మందిని ఆకర్షించినా కానీ, 2017 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మల్లికా షెరావత్ మెర్మైడ్ గౌనును ఇమ్మిటేట్ చేసిందని నెటిజనులు గుర్తు చేశాయి. కేన్స్ లో మల్లిక చాలా సీనియర్. కొన్నేళ్ల పాటు రెడ్ కార్పెట్ లుక్స్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారగలిగింది. 2017లో మల్లిక పింక్ కలర్ అద్దిన, లేత గోధుమరంగు జార్జెస్ హొబెకా ఆఫ్-షోల్డర్ మెర్మైడ్ గౌనులో ఇండియన్ క్వీన్ లా కనిపించింది.

ఇప్పుడు మళ్లీ ఆలియా లుక్ దానిని గుర్తు చేసిందని నెటిజనులు కామెంట్ చేస్తున్నారు. అయితే ఆలియా ఆరంభ లుక్ అదిరిపోయిందంటూ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ ఆలియా తన మేకప్ , హెయిర్ డిజైన్ ఎంపికతో కొంత నిరాశపరిచిందని అభిమానులు భావిస్తున్నారు.

ఒక నెటిజన్ వ్యాఖ్యానిస్తూ, ఈ దుస్తులు చాలా అందంగా ఉన్నాయి అని ప్రశంసించారు. ఆలియా నటిస్తున్న స్పై మూవీ ఆల్ఫా విడుదల కావాల్సి ఉంది. ఇందులో శార్వరి కూడా నటిస్తోంది. సంజయ్ లీలా భన్సాలీ లవ్ %-% వార్‌లోను ఆలియా నటిస్తోంది. ఇందులో రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# సినిమా చిత్రం

## అనగనగా నయా ట్రెండ్‌కు శ్రీకారం చుడుతుందా?




ఇంతకుముందు ఏదైనా సినిమాలు చూడాలంటే థియేటర్లోనే చూడాలి. లేదంటే టీవీ ఛానెల్స్ లో చూడాలి. కానీ మారుతున్న జెనరేషన్ లో భాగంగా ఇప్పుడు ఓటీటీలు వచ్చేశాయి. పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు, డాక్యుమెంటరీలు, రియాలిటీ షోలు సైతం ఈ ఓటీటీల్లోనే చూస్తున్నారు ఆడియన్స్. కరోనా ద్వారా ఈ ఓటీటీల వాడకం బాగా పెరిగింది. థియేటర్ రిలీజ్ కు ఇబ్బంది పడే ఎన్నో సినిమాలకు ఓటీటీలు దేవాలయాల్లా కనిపిస్తున్నాయి. అందుకే కోవిడ్ నుంచి చాలా సినిమాలు నేరుగా ఓటీటీలో రిలీజయ్యాయి. అంతేకాదు, థియేటర్ రన్ తర్వాత కూడా కొత్త సినిమాలు ఓటీటీలో రిలీజవుతుండటం చాలా కామన్. కానీ ఇప్పుడు దానికి రివర్స్ లో ఓటీటీలో రిలీజైన ఓ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వెళ్లబోతుంది. రీసెంట్ గా ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కు వచ్చిన అనగనగా అనే సినిమాకు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. విమర్శకులు సైతం ఈ సినిమాను ప్రశంసిస్తున్నారు. కొన్ని ఏరియాల్లో ఫ్రీ ప్రీమియర్లు వేస్తే అవి కూడా హౌస్ ఫుల్స్ అయ్యాయి.

ఈ సినిమా ప్రీమియర్లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో త్వరలోనే అనగనగా సినిమాకు పెయిడ్ షో లు వేయనున్నట్టు ఆ సినిమాలో మెయిన్ లీడ్ గా నటించిన సుమంత్ తెలిపాడు. అయితే ఓటీటీలో రిలీజైన సినిమా ఇలా థియేటర్లలో రిలీజ్ చేయడం ఇదేమీ ఫస్ట్ టైమ్ కాదు. గతంలో కూడా కొన్ని సినిమాలను ఇలానే చేశారు కానీ అవేమీ పెద్దగా క్లిక్ అవలేదు. కానీ అనగనగా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ కావడంతో ఫ్యామిలీ ఆడియన్స్ ను ఆ సినిమా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. లిమిటెడ్ స్క్రీన్స్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్న అనగనగా ఓ కొత్త ట్రెండ్ కు తప్పకుండా నాంది పలుకుతుందని మేకర్స్ కాన్ఫిడంట్ గా ఉన్నారు. ఒకవేళ మ్యాజిక్ జరిగి థియేటర్లలో కూడా ఈ సినిమా హిట్ అయితే పలువులు దీన్ని ఫాలో అయ్యే ఛాన్సుంది. అలా అని ఏ సినిమాను పడితే ఆ సినిమాను ఓటీటీలో రిలీజ్ అయ్యాక థియేటర్లలోకి తీసుకొచ్చి రిలీజ్ చేస్తే మొదటికే మోసం వచ్చే ఛాన్స్ కూడా ఉంది. అయితే అనగనగా థియేట్రికల్ రిలీజ్ విషయంలో మాత్రం మేకర్స్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

# అప్పుడు అలా అన్న వాళ్లే ఇప్పుడు మెచ్చుకుంటున్నారు



నేచురల్ స్టార్ నాని హీరోగానే కాకుండా నిర్మాతగా కూడా మంచి సక్సెస్ లో ఉన్నాడు. కోర్టు, హిట్3 సినిమాలతో నిర్మాతగా తక్కువ టైమ్ లో వరుస సక్సెస్‌లు అందుకున్న నాని, ఏం చేసినా దాని గురించి ఎంతో ఆలోచించే అడుగు ముందుకేస్తాడు. ఈ విషయం ఇప్పుడు మరోసారి స్పష్టమైంది. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని నటిస్తూ నిర్మించిన హిట్3 సినిమా నార్త్ లో కేవలం సింగిల్ స్క్రీన్స్ లో మాత్రమే రిలీజైందనే విషయం తెలిసిందే. ఈ విషయంలో రిలీజ్ టైమ్ లో నాని కొన్ని విమర్శలు కూడా ఎదుర్కొన్నాడు. అయితే నార్త్ లో ఏదైనా సినిమాను మల్టీప్లెక్స్ లో రిలీజ్ చేయాలంటే ఓటీటీ రిలీజ్ కనీసం 50 రోజుల తర్వాతే ఉండాలనేది అక్కడి రూల్. దానికి సదరు నిర్మాత ఒప్పుకుంటేనే మల్టీప్లెక్సుల్లో సినిమాలు ఆడతాయి. లేదంటే ఆడవు. హిట్3 సినిమా విషయంలో నాని ఆ రూల్ కు నో చెప్పి నెట్‌ఫ్లిక్స్ తో 28 రోజుల స్ట్రీమింగ్ కు డీల్ కుదుర్చుకుని, నార్త్ లో కేవలం సింగిల్ స్క్రీన్ రిలీజ్‌నే ప్లాన్ చేసుకున్నాడు. హిట్3 రిలీజయ్యాక తెలుగు రాష్ట్రాల్లో మిక్స్ టాక్ తో మొదలై మంచి లాభాలనే తెచ్చిపెట్టింది. కానీ నార్త్ లో మాత్రం హిట్3 మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. ఇప్పుడు మే 29న హిట్3 నెట్‌ఫ్లిక్స్ లోకి వచ్చేస్తుంది. ఇదంతా చూస్తుంటే నాని హిట్3 ఓటీటీ విషయంలో తీసుకున్న డెసిషనే కరెక్ట్ అనిపిస్తుంది. ఎందుకంటే నార్త్ ఆడియన్స్ కు హిట్3 పెద్దగా ఎక్కలేదు. వారిని నమ్ముకుని మల్టీప్లెక్సుల డీల్ కు ఒప్పుకుని ఉంటే నెట్‌ఫ్లిక్స్ హిట్3 కోసం నానికి ఆఫర్ చేసిన మొత్తం రేటులో భారీ కోత పడేది. దీంతో నాని నష్టపోయేవాడు. అయితే ఇప్పుడు విషయం తెలుసుకున్న అందరూ నానిని ఈ విషయంలో మెచ్చుకుంటున్నారు. ఓ వైపు థియేటర్ రిలీజ్, ఓటీటీ రిలీజ్ కు గ్యాప్ ఉండాలని నిర్మాతలకు ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్న టైమ్ లో నాని లాంటి నిర్మాత తీసుకున్న నిర్ణయం వారిలో ఏమైనా మార్పును తీసు కొస్తుందేమో చూడాలి. ఒకటి మాత్రం నిజం, మేకర్స్ మంచి కంటెంట్ తో అలరించగలిగితేనే ఈ రోజుల్లో ఆడియన్స్ థియేటర్లకు వస్తున్నారు తప్పించి లేదంటే ఎంత స్టార్ క్యాస్టింగ్ ఉన్నా, ఎంత భారీ బడ్జెట్ సినిమా అయినా దాన్ని చూడాలనుకోవడం లేదు మన ప్రేక్షకులు.

# 157 లో మెగాస్టార్ శివ శంకర వర ప్రసాద్!



మెగాస్టార్ చిరంజీవి 157వ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. జూన్ నుంచి ప్లాన్ చేసుకున్నా? అనూహ్యంగా దర్శకుడు అనీల్ రావిపూడి శుక్రవారం నుంచే పట్టాలెక్కించారు. చిరంజీవితో పాటు ప్రధాన తారగణమంతా తొలి షెడ్యూల్ తొలి రోజు షూటింగ్ లో పాల్గొన్నారు. వాళ్లపై కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. ఇప్పటికే చిరంజీవి పాత్ర ఎలా ఉంటుందన్నది ముందే రివీల్ చేసారు. ఈ సినిమాలో చిరు మరో 'చంటబ్బాయి'లా హైలైట్ అవుతారని వినిపిస్తుంది. హిలేరియస్ ఎంటర్ టైనర్ లో చిరు పాత్ర చాలా కామిక్ గా ఉంటుందని ముందే రివీల్ చేసారు. చిరంజీవి చాలా కాలం తర్వాత ఎంతో ఇష్టపడి చేస్తోన్న కామెడీ చిత్రమిది. తాజాగా చిరు పాత్రకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఇందులో చిరంజీవి పాత్ర పేరు శివ శంకర వర ప్రసాద్ అట. ఈ పేరు ఇప్పటి జనరేషన్ చాలా మందికి తెలియదు. చిరంజీవి అసలు పేరు శివ శంకర వర ప్రసాద్. స్టార్ కాక ముందు ఇదే పేరుతో పిలవబడే వారు. స్టార్ అయిన తర్వాత స్క్రీన్ నేమ్ చిరంజీవి అయింది. అక్కడ నుంచి పెద్ద స్టార్ అవ్వడంతో మెగాస్టార్ అనే బిరుదు దక్కించుకున్నారు. అలా శివ శంకర వర ప్రసాద్ పరిశ్రమలో చిరంజీవిగా, మెగాస్టార్ గా ఎదిగారు. 157లో శివ శంకర వర ప్రసాద్ వాస్తవ పేరునే పెట్టే సాహసం అనీల్ చేసాడంటే? దాని వెనుక బలమైన రీజన్ ఉంటుంది. కెమెరా వెనుక చిరంజీవి ఎలా ఉంటారు? అన్నది పాత్రలో జోడించి ఉంటారని సందేహాలు వ్యక్తమవుతు న్నాయి. చిరంజీవి రియల్ క్యారక్టరైజేషన్ కూడా ఇందులో ఉంటుందంటున్నారు. చిరంజీవి నుంచి అనుమతి వచ్చాకే ఆయన వాస్తవ పేరు పాత్రకు పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో ఈ సినిమా టైటిల్ పై ఆసక్తి నెలకొంది. అనీల్ సినిమా టైటిల్స్ కూడా క్యాచీగా ఉంటాయి. స్టోరీనే బట్టే టైటిల్ పెడుతుంటాడు.

## జాన్వీకి టాలీవుడ్ లో మరో బంపరాఫర్?




బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తెలుగు సినిమాలపై ఎక్కువ ఫోకస్ చేసింది. తెలుగు సినిమాల్లోకి ఎంటరై సౌత్ సినిమాతో మంచి సంబంధాన్ని ఏర్పరచుకుంది జాన్వీ. తన తల్లి ఎక్కువగా సినిమాలు చేసి రాణించిన తెలుగులో సినిమాలు చేస్తే తల్లికి క్లోజ్ గా ఉండొచ్చనే భావనతో జాన్వీ టాలీవుడ్ పై ఎక్కువ ఫోకస్ చేసింది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన దేవర సినిమాతో జాన్వీ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది.

ఇప్పుడు జాన్వీకి తెలుగులో వరుస అవకాశాలొస్తున్నాయి. దేవర సినిమా రిలీజ్ కాకుండా సెట్స్ పై ఉన్నప్పుడే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్ది సినిమాలో ఆఫర్ ను కొట్టేసింది. తెలుగులో మొదటి సినిమాను ఎన్టీఆర్ తో చేసిన జాన్వీ, రెండో సినిమాను చరణ్ తో లైన్ లో పెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది. విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న పెద్దిని బుచ్చిబాబు తెరకెక్కిస్తున్నాడు. ఇందులో రామ్ చరణ్ అథ్లెట్ గా కనిపించనున్నాడు. కానీ పెద్దిలో జాన్వీ పాత్రకు సంబంధించిన వివరాలు మాత్రం ఇప్పటివరకు బయటకు రాలేదు. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న పెద్ది సినిమా జాన్వీకి తెలుగులో మరింత క్రేజ్ ను పెంచుతుందని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

ఇదిలా ఉంటే పెద్ది సినిమా రిలీజ్ కాకుండా ఆ సినిమా సెట్స్ పై ఉన్నప్పుడే జాన్వీకి తెలుగు నుంచి మరో ఆఫర్ కూడా రాబోతున్నట్టు సమాచారం. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా పాన్ ఇండియా డైరెక్టర్ అట్లీ డైరెక్షన్ లో తెరకెక్కనున్న సినిమాలో జాన్వీ నటించనుందని తెలుస్తోంది. జవాన్ లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత అట్లీ నుంచి రాబోతున్న సినిమా కావడంతో ఈ మూవీపై అందరికీ భారీ అంచనాలున్నాయి.

ఈ భారీ బడ్జెట్ పాన్ ఇండియా సినిమాలో మృణాల్ ఠాకూర్, అనన్యా పాండే లాంటి హీరోయిన్లు నటించనున్నారని ఇప్పటికే వార్తలొచ్చాయి. అయితే ఇప్పుడదే సినిమాలో ఓ హీరోయిన్ గా జాన్వీ కపూర్ ను కూడా తీసుకోవాలని మేకర్స్ భావిస్తున్నారట. అన్నీ కుదిరి ఈ సినిమాలో కూడా జాన్వీ ఛాన్స్ అందుకుంటే టాలీవుడ్ లో జాన్వీ కెరీర్ కు ఇక తిరుగుండదని చెప్పొచ్చు.

# కుబేర గోల.. ఫ్యాన్స్ కోపాన్ని చిటికెలో తగ్గించేశారు



జూన్ 20న పాన్ ఇండియా రిలీజ్‌కు సిద్ధమవుతున్న ధనుష్ %-% నాగార్జున కాంబో చిత్రం కుబేరా ఓ చిన్న సంఘటనతో సోషల్ మీడియాలో పెద్ద హంగామా రేపింది. టాలెంటెడ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలున్నాయి. కానీ మే 25న విడుదలయ్యే టీజర్‌కి సంబంధించిన ప్రకటనలో తలెత్తిన చిన్న అపోహ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఓ పోస్టర్‌తోనే ఈ గందరగోళం మొదలైంది. కుబేరా చిత్ర యూనిట్ మే 23న టీజర్ రిలీజ్ డేట్ ప్రకటించగా.. ఆ పోస్టర్‌లో నాగార్జున ఒక్కరే కనిపించడం ధనుష్ ఫ్యాన్స్‌కి నచ్చలేదు. వెంటనే సోషల్ మీడియాలో /kubera-boycott- అనే హ్యాష్‌ట్యాగ్‌తో ట్రెండ్ మొదలైంది. ధనుష్‌ను తప్పించి నాగార్జునను మాత్రమే హైలైట్ చేయడంపై అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే కుబేరా టీమ్ అసలైన ఉద్దేశం కొద్దిసేపటికే బయటపడింది. నాగార్జున సినీ రంగ ప్రవేశానికి 39 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆయన్ను ప్రత్యేకంగా హైలైట్ చేయడమే ఆ పోస్టర్ ఉద్దేశమని వెల్లడైంది. దీని వెంటనే..

20 నిమిషాల్లోనే ధనుష్ పాత్రను హైలైట్ చేసే మరో టీజర్ పోస్టర్ రిలీజ్ చేశారు. దీంతో పాటు ధనుష్ ఫ్యాన్స్ కోపాన్ని చల్లార్చే విధంగా స్పందించారు మేకర్స్. ఈ వివరణతో ధనుష్ ఫ్యాన్స్ కూడా శాంతించారు. బహుశా మేకర్స్ ముందుగా ప్లాన్ చేసిన విధంగా ఒక్కొక్కరి క్యారెక్టర్ పోస్టర్‌ల ద్వారా టీజర్‌ను ప్రమోట్ చేయాలనుకున్నారని అర్థమవుతోంది. కానీ అభిమానులు ముందుగా దాని వెనుక ఉద్దేశాన్ని అర్థం చేసుకోకపోవడంతో ఈ అపోహకు దారి తీసింది. ఇలాంటివి గతంలో కూడా అనేకసార్లు చోటు చేసుకున్నాయి.

స్టార్ హీరోలకు సంబంధించిన సినిమాల్లో అభిమానుల మధ్య ఈ తరహా పొరపాట్లు సర్వసాధారణమే. ముఖ్యంగా సోషల్ మీడియా యుగంలో నిమిషాల వ్యవధిల్లో ట్రెండ్‌లు మారిపోతుంటాయి. అయితే, మేకర్స్ స్పందన త్వరగా వచ్చినందున ఈ వివాదం పెద్దగా కొనసాగకుండా ముగిసింది. ఇక మే 25న రాబోతున్న కుబేరా టీజర్ పై భారీగా అంచ నాలున్నాయి. సినిమా లుక్, కంటెంట్, మ్యూజిక్ అన్నీ కొత్తగా ఉండబోతున్నాయని టాక్. నాగార్జున పాత్రలో కొత్తదనం ఉంటుందని ఇప్పటికే టీజర్ పోస్టర్ సూచిస్తోంది. ధనుష్ అభిమానులు కూడా వెంటనే మద్దతు ప్రకటించడంతో, ఈ సినిమా ప్రమోషన్‌కు మించిన హైప్ కలిగించిందనే చెప్పాలి. త్వరలో టీజర్ విడుదలవుతుండగా.. సినిమా ఎలాంటి విజయం సాధిస్తుందో చూడాలి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710